

14

## మహిళల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

■ ఖానాపూర్ నియోజకవర్గ శాసన సభ్యులు, నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు వెడ్మ బొజ్జు పటేల్



# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ మంగళవారం | 25 నవంబర్ 2025 | ■ 14 పేజీలు





## డిసిసిగా నియామకమైన

# ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్‌కు అభినందనల వెల్లువ

**ఉట్నూర్, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)** నిర్మల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నియమితులైన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ కు అభినందనల వెల్లువ సాగుతుంది. నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయన నియామకం పట్ల సంబరాలు జరుపుకొన్నారు. మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, గ్రంధాలయ ఛైర్మెన్ అర్జుమండ్ అలీ తొ పాటు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ ను సన్మానించి అభినందించారు. ఉట్నూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ఉట్నూర్, ఇంద్రవెల్లి, జన్నారం మండలాలకు చెందిన కాంగ్రెస్ శ్రేణులు ఎమ్మెల్యే ను సన్మానించి టపాసులు పేల్చి సంబరాలు జరుపుకొన్నారు.ప్రభాత సమాచారం తెలుగు దినపత్రిక ఎడిటర్ సయ్యద్ కరీం, పత్రిక డైరెక్టర్లు సయ్యద్ ముజమ్మిల్ అహ్మద్, సయ్యద్ సర్వర్ లు ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ ను సన్మానించి అభినందనలు తెలిపారు. ఉట్నూర్ క్యాంప్ కార్యాలయం వద్ద పండుగ వాతావర్నం నెలకొంది. నాయకులు, కార్యకర్తల తాకిడి పెరిగింది. ఉట్నూర్ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ ఏఖ్బాల్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఆత్రం రాహుల్, కాంగ్రెస్ అహ్మద్ అజీమోద్దీన్, సయ్యద్ నిసార్,ఆర్టిఎ మెంబర్ దూట రాజేశ్వర్ తొ పాటు సీనియర్ నాయకులు మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొని స్వీట్లు పంచి ఎమ్మెల్యేను సన్మానించి అభినందించారు.



















## మహిళా శక్తీకరణే

# ప్రభుత్వ లక్ష్యం

- ■ మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం కట్టుబడి ఉంది
- ■ మహిళా సంక్షేమానికి పెద్దపీట ■ ప్రతీ ఆడపడుచుకు చీరె.. సారే..
- ■ మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక పాలసీ
- ■ దివ్యాంగుల సంక్షేమానికి కృషి ■ పేదల గృహ కల నెరవేస్తున్నాం
- ■ ఉమ్మడి జిల్లా ఇంచార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావు

**మహిళల సాధికారత, ఆర్థిక స్వావలంబన కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. సోమవారం ఉమ్మడి జిల్లాలో పర్యటించిన ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.** ఈ సందర్భంగా ఆదిలాబాద్ ఎస్టీయూ భవన్‌లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. మహిళలు గృహాల్లోనే కాకుండా, సమాజ నిర్మాణంలో, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి గౌరవం, ఆత్మ విశ్వాసం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. పేదకుటుంబాలకు సొంతింటి కలను నెరవేర్చడం రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత అంశమని, అర్హులైన ప్రతి కుటుంబానికి దశలవారీగా ఇండ్లు నిర్మించి అందిస్తామని భరోసా ఇచ్చారు.



## మహిళల ఆర్థిక స్వావలంబనకు
# ప్రభుత్వం కట్టుబడి ఉంది

- మహిళా సంక్షేమానికి పెద్దపీట
- ప్రతీ ఆడపడుచుకు చీరె.. సారె..
- నాణ్యమైన చీరలను అందిస్తున్నాం..
- మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక పాలసీ
- జిల్లా ఇంచార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావు

**ఆదిలాబాద్, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**
మహిళల సాధికారత, ఆర్థిక స్వావలంబన కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని జిల్లా ఇంచార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. సోమవారం ఆదిలాబాద్ ఎస్టీయూ భవన్‌లో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మహిళలు గృహాల్లో మాత్రమే కాకుండా, సమాజ నిర్మాణంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతంలో కీలక పాత్ర పోషిస్తున్నారని గుర్తుచేశారు. మహిళలు గౌరవంతో, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అన్నారు. రాష్ట్రంలో అమలు అవుతున్న పథకాలు ఇప్పటికే లక్షలాది కుటుంబాలకు ప్రయోజనం చేకూరుస్తున్నాయని మంత్రి వెల్లడించారు. మహిళల ఆదాయ వనరులను పెంపొందించేందుకు, యజమానులను చేసేం



దుకు ఆర్టీసీ బస్సులు, సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రోల్ పంపుల ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఇందువల్ల కుటుంబ ఆర్థిక స్థిరత్వం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అలాగే రాష్ట్రంలో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి రూ. 22 వేల కోట్లు కేటాయించామని, ప్రతి నియోజకవర్గంలో 3,500 గృహాలు నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. మహిళలు ప్రభుత్వం అందిస్తున్న పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకుని పొదుపు సంస్కృతి పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ చీరల పంపిణీతో పాటు మహిళా సంఘాలకు రూ. 21.83 కోట్ల రుణాల చెక్కులను



మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ జి. నాగేశ్, ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, వెడ్మ బొజ్జు, డీసీసీబీ చైర్మన్ బోజారెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్లు రాజేశ్వర్, శ్యామలాదేవి, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి యువరాజ్, డీఆర్‌డీఓ రవీందర్, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.






## రోడ్డు నిర్మాణ
# పనులకు శంకుస్థాపన

**ఆదిలాబాద్, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**
సోనాల మండల కేంద్రంలో రూ.3.55 కోట్ల రూపాయల ఎస్‌టీఎస్‌డీఎఫ్ నిధులతో గుడిహత్నూర్ నుండి లింగనాపూర్ మీదుగా మంకాపూర్ వరకు రోడ్డు, రూ.93.6 లక్షలతో సోనాల మండల కేంద్రంలో సీసీ రోడ్డు నిర్మాణా పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు, పాల్గొన్న ఎంపీ నగేష్, ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఎస్పీ అఖిల్ మహాజన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఐటిడిఏ పిఓ యువరాజ్ మర్మాట్, పంచాయతీ రాజ్ ఈఈ శివరాం, ఆర్డీఓ స్రవంతి, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కమ్మర్‌గాంకు
# ఆర్టీసీ బస్సు ప్రారంభం

**బెజ్జూర్, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**
ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ఆదేశాల మేరకు, ఆర్టీసీ అధికారులు సోమవారం బెజ్జూరు మీదుగా కమ్మర్‌గాం గ్రామానికి ఆర్టీసీ బస్సును ప్రారంభించారు. వర్షాకాలంలో రోడ్డుపై గుంతలు ఏర్పడడంతో ఎమ్మెల్యే రోడ్డుకు మరమ్మతులు చేపట్టడంతో, ఆర్టీసీ అధికారులు రోడ్డును పరిశీలించి బస్సులు ప్రారంభించారు. కమ్మర్‌గాం గ్రామానికి ఆర్టీసీ బస్సు ప్రారంభం కావడంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి





## జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు

**ఆదిలాబాద్, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ పట్టణం కైలాష్‌నగర్‌లో రూ.25 లక్షల వ్యయంతో నిర్మించిన దివ్యాంగుల సంఘ భవనాన్ని రాష్ట్ర ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం ప్రారంభించారు. మంత్రి శిలాఫలకాన్ని ఆవిష్కరించి భవనాన్ని పరిశీలించారు. దివ్యాంగుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి జూపల్లి పేర్కొన్నారు. దివ్యాంగుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని చర్యలు చేపట్టి దివ్యాంగులకు విద్య, ఉపాధి, స్వయం సమర్థతలో అవకాశాలు పెంపొందిస్తామని భరోసా ఇచ్చారు. కొత్తగా నిర్మించిన సంఘ భవనం దివ్యాంగుల సేవా కార్యక్రమాలు, సమావేశాలు, శిక్షణలకు వినియోగపడుతుందన్నారు. స్థానిక దివ్యాంగుల సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ భవనం నిర్మాణం చేపట్టిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ జి. నగేష్, స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఐటీడీఏ పీవో యువరాజ్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# అవగాహనతోనే ప్రజల్లో చైతన్యం

- సైబర్ నేరాల పట్ల ప్రతీ ఒక్కరికి అవగాహన ఉండాలి
- సైబర్ నేరం జరిగిన వెంటనే 1930కి సంప్రదించాలి
- వారం రోజుల్లో 14 ఫిర్యాదులు నమోదు
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**
దేశవ్యాప్తంగా సైబర్ నేరగాళ్లు వివిధ నూతన పద్ధతులలో ప్రజలను మోసగిస్తున్న సందర్భాలలో ప్రజలకు అవగాహన అప్రమత్త తప్పనిసరిగా ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ, ప్రజలు ఆర్థిక సైబర్ నేరాలకు మోసపోయిన వెంటనే సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 లేదా జాతీయ సైబర్ క్రైమ్ వెబ్సైట్ నందు ఫిర్యాదులను నమోదు చేయాలని తెలిపారు. ఆర్థిక నేరాలలో గోల్డెన్ హవర్ ముఖ్యమైనదని మోసపోయిన వెంటనే గ్రహించి ఫిర్యాదు చేసిన యెడల, మోసపోయిన డబ్బు ఎక్కువ శాతం తిరిగి వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. గత నెల లోక్ అదాల ద్వారా 24 కేసులలో 16 కేసుల నందు ఒక లక్ష 25 వేల రూపాయలను తిరిగి బాధితులకు అందజేయడం జరిగింది. సైబర్ నేరగాళ్లు ప్రస్తుత సమాజంలో ఏఐ ఆధారిత వీడియో మెసేజ్ ల ద్వారా మోసం చేస్తున్న తీరు ప్రబలిందని వాటిపట్ల అప్రమత్తతో వ్యవహరించాలని సూచించారు. అదేవిధంగా సైబర్ నెరగాళ్లు ఐపిఓ ద్వారా ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్ చేస్తుంటారని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఫీజులు చెల్లించాలంటూ మోసం చేస్తుంటారని తెలిపారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు అని స్టాక్ మార్కెట్లో థర్డ్ పార్టీ అప్లికేషన్ల ద్వారా ఇన్వెస్ట్మెంట్ చేసి మోసం చేస్తుంటారని. ఆన్లైన్ నందు నకిలీ కస్టమర్ కేర్ నెంబర్లను ఉంచి వాటి ద్వారా మోసం చేసే ప్రయత్నం జరుగుతుందని తెలిపారు. అత్యవసర సమయంలో ఎలాంటి పత్రాలు లేకుండా తక్కువ రుసుముతో ఎక్కువ డబ్బును లోన్ ద్వారా అందిస్తామంటూ నమ్మబలికి మోసం చేసే ప్రయత్నం జరుగుతుందని తెలిపారు. ఈవారం సైబర్ క్రైమ్ నందు 16 ఫిర్యాదులు అందాయని తెలియజేశారు.

# ప్రమాదవశాత్తు పత్తి దగ్ధం

**ఆదిలాబాద్, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లాలో పత్తి రైతులకు ఈ ఏడు నష్టాలు తప్పడం లేదు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా పత్తి దిగుబడి అంతంత మాత్రమే ఉండగా.. గిట్టుబాటు ధర, సీసీఐ నిబంధనల కారణంగా అనేకమంది పత్తి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇదిలా ఉంటే మరోపక్క నిల్వ ఉంచిన పత్తి పంట ప్రమాదాలకు గురవ్వడంతో రైతులు లబోదిబోమంటున్నారు. ఇటీవల నెల వ్యవధిలోనే రెండు చోట్ల నిల్వ ఉంచిన పత్తి ప్రమాదవశాత్తు దగ్ధమైన ఘటనలో ఆయా రైతులు అపార నష్టాన్ని చవిచూశారు. తాజాగా ఆదిలాబాద్ మండలం బంగారి గూడాకు చెందిన కౌలు రైతు చౌహాన్ విష్ణు పత్తిని బయట ఆరబెట్టగా.. ప్రమాదవశాత్తు దగ్ధమైంది. ఈ ఘటనలో దాదాపుగా 15 క్వింటాళ్ల పత్తి కాలిపోయినట్లు రైతు వాపోయాడు. నష్టపరిహారం చెల్లించి ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నాడు.






# మహిళల చీరల పంపిణీలో అవకతవకలు జరగవద్దు

- ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ పూర్తి చేయాలి
- వడ్డీ లేని రుణాల పంపిణీ ద్వారా ఆర్థిక అభివృద్ధి
- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**ఆదిలాబాద్, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**
ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీని రేపట్లోగా పూర్తి చేయాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జిల్లాలోని అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాదులో నుంచి ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి, ఉన్నతాధికారులతో కలిసి ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, మహిళా స్వయం సహాయక సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హత గల సంఘాలకు వడ్డీ రహిత రుణాల కింద రూ.300 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. మహిళలకు వడ్డీలేని రుణాల పంపిణీ ద్వారా ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరుగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగా ఆదిలాబాద్ జిల్లాలోని 6964 మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.3 కోట్లు 3 లక్షలు విడుదలైనట్లు తెలిపారు. రేపు (నవంబర్ 25, 2025)న అన్ని నియోజకవర్గాల్లో స్థానిక శాసన సభ్యుల ఆధ్వర్యంలో వడ్డీ రహిత రుణాల చెక్కులను స్వయం సహాయక సంఘాలకు పంపిణీ చేయాలని ఆదేశించారు. జిల్లాకు కేటాయించిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీని రేపు సాయంత్రం లోగా పూర్తిచేయాలని స్పష్టం చేశారు. అదనపు కలెక్టర్ శ్యామలాదేవి మాట్లాడుతూ, మున్సిపాలిటీ పరిధిలో నిర్మితమైన 982 రెండు పడకగదుల ఇళ్ల నిర్మాణం పూర్తయిందని తెలియజేశారు. దీనిపై స్పందించిన ఉపముఖ్యమంత్రి, వీటి కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేసి అర్హులైన లబ్ధిదారులకు అందజేయాలని సూచించారు. మహిళా సమాఖ్య సభ్యులు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను విజయవంతం చేసే దిశగా సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. వడ్డీ లేని రుణ పథకంలో భాగంగా 304 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగిందని, మండల, గ్రామ సమాఖ్య సభ్యులతో నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో సమావేశాలు నిర్వహించాలని, ప్రతి సభ్యురాలికి నగదు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. అదేవిధంగా పీఎం ఏవైజీ పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న సర్వే వివరాలను వెంటనే నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్, హౌసింగ్ నోడల్ అధికారి షకీర్‌తో పాటు అధికారులు పాల్గొన్నారు.



## ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలు గొప్పవి

### కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్

**ఆసిఫాబాద్, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**
ఆదివాసీ గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలు చాలా గొప్పవని జిల్లా ఎస్పీ నితిక పంత్ అన్నారు. జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఆమె జిల్లా ఏఎస్పీ చిత్తరంజన్‌తో కలిసి మొదటిసారి కెరమెరి మండలంలోని జోడేఘాట్‌ను సందర్శించారు. స్థానిక ఆదివాసీలు ఎస్పీకి ఘన స్వాగతం పలికారు. అనంతరం కొమురం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మ్యూజియాన్ని సందర్శించారు. గిరిజన ఆచార సంప్రదాయాలను అడిగి తెలుసుకున్నారు. సంస్కృతి సంప్రదాయాలను కొనసాగిస్తూ భావి తరాలకు అందించాలని సూచించారు. గిరిజన ప్రజలకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని చెప్పారు. అంతకుముందు జోడేఘాట్‌లోని కోలాంగూడలో పోలీస్ మీకోసం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో 50 వృద్ధులకు దుప్పట్లతో పాటు యువతకు వాలీబాల్ కిట్లు అందజేశారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ.. గ్రామంలో వచ్చే అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో సీఐ సత్యనారాయణ, ఎస్ఐ మధుకర్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి నష్టపరిహారం అందజేయండి

### మానవ హక్కుల కమిషన్ ఆదేశం



**గుడిహత్నూర్, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జూన్ నెలలో సీలింగ్ ఫ్యాన్ ఊడిపడి కొద్దు గూడా గ్రామానికి చెందిన నవజాత శిశువు గాయపడిన సంఘటనలో రూ.50 వేల రూపాయలను నష్టపరిహారంగా అందజేయాలని తెలంగాణ మానవ హక్కుల కమిషన్ చైర్మన్ డాక్టర్ షమీం అక్తర్ ఆదేశాలు జారీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెండు రోజుల నవజాత శిశువు పై సీలింగ్ ఫ్యాన్ ఊడిపడడంతో తలకు తీవ్ర గాయాలు కాగా ఈ విషయాన్ని తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ సుమోటోగా కేసు నమోదు చేసింది. తెలంగాణ మానవ హక్కుల కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ అధ్యక్షతన సుమోటోగా నమోదు చేసి విచారణ నివేదిక పరిశీలించిన కమిషన్ చైర్మన్ ఈ సంఘటన ప్రభుత్వ ఆరోగ్య సంస్థల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యాన్ని మరియు రోగుల భద్రతను కాపాడాల్సిన బాధ్యతల ఉల్లంఘనను సూచిస్తుందని నిర్ధారించింది. శిశువు తలపై గాయాలు, ఫ్రాక్చర్ అలాగే కుటుంబం ఎదుర్కొన్న మానసిక ఆందోళనను పరిగణనలోకి తీసుకుని, కమిషన్ రూ.50 వేల పరిహారాన్ని శిశువు తల్లి పాయల్ జాదవ్‌కు చెల్లించాలని, అలాగే మానవ హక్కుల పరిరక్షణ చట్టం, 1993 యొక్క సెక్షన్ 18(ఈ) ప్రకారం, రెండు నెలల్లో అనుసరణ నివేదికను సమర్పించాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు మానవ హక్కుల కమిషన్ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి.



## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**
ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కార్మిక శాఖకు సంబంధించిన, కార్మికుల ప్రమాద బీమా పెంపు సమాచార గోడ ప్రతులను కలెక్టర్, అధికారులు ఆవిష్కరించారు. ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ ఆర్డీవో రత్నకళ్యాణి, జెడ్పి సీఈవో గోవింద్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రయోగాలతోనే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు



**దండేపల్లి, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**
సాధారణ బోధనతో పాటు ప్రయోగాలతో బోధిస్తే ఉత్తమమైన ఫలితాలు వస్తాయని దండేపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సంఘర్ష్ రాజేశ్వరరావు పేర్కొన్నారు.. సోమవారం దండేపల్లి ఉన్నత పాఠశాలలో దండేపల్లి లక్సెట్టిపేట, జన్నారం మండలాల భౌతిక రసాయన శాస్త్రం సబ్జెక్టులకు సంబంధించిన ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో ప్రయోగశాలలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి కృత్యాన్ని విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలన్నారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు మనోహర్, రమేష్,స్వప్న, నాగలత, పుష్ప, జ్యోతిర్మయి పాల్గొన్నారు.

## ఇండ్లు లేని పేదలందరికీ సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

### జిల్లా ఇంచార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావు





**ముథోల్, (భైంసా) నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**
ఇండ్లు లేని పేదలందరికీ సొంత ఇంటి కలను నెరవేర్చడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ, జిల్లా ఇంఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. సోమవారం భైంసా మండలం ఎగ్గాం గ్రామంలో కందేక కవిత, ధర్మపాల్ దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లలో ఒకదాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు, ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, ముథోల్, ఖానాపూర్ ఎమ్మెల్యేలు పవార్ రామారావు పటేల్, వెడ్మ బొజ్జు పటేల్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఇంటిలేని పేద కుటుంబాల కోసం ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా ప్రతి అర్హ కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోంది. పేదల గృహసాధన లక్ష్యంగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి, ప్రజాప్రతినిధులు లబ్ధిదారులను శాలువాలతో సన్మానించారు. ప్రారంభోత్సవంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు మార్గదర్శకులు ఉపాధ్యాయులే

**ఉట్నూర్, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**
విద్యార్థులకు ఉపాధ్యాయులే జీవిత మార్గదర్శకులని ఉట్నూర్ ఐటీడీఏ ఇన్చార్జ్ పీఓ యువరాజ్ మర్మట్ అన్నారు. సోమవారం ఉట్నూరు పట్టణంలోని పీఎంఆర్ కాంప్లెక్స్ యందు హెచ్ఎంలకు బయాలజీ ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని సూచించారు.

## ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలి

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**





**మంచిర్యాల, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణం పాత మంచిర్యాల ప్రాంతానికి చెందిన అల్లి లచ్చయ్య తనకు వేంపల్లి శివారులో గల పట్టా భూమిలో ఇబ్బందికరంగా ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలను మరొక చోటికి మార్చాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైపూర్ మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన రైతు అనిల్ తమ గ్రామంలో దాదాపు 800 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో వరి ధాన్యం సాగు చేస్తున్నామని, తాము ధాన్యం విక్రయించుకునేందుకు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని లక్ష్మీ నగర్ కాలనీవాసులు తమ ప్రాంతంలో ఎలాంటి అనుమతులు లేకుండా చేస్తున్న భవన నిర్మాణం పై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ తన దరఖాస్తులో 2021- 25 విద్యా సంవత్సరాలలో జరిగిన బిఏఎస్‌లో సీట్లు పొందిన విద్యార్థుల జాబితాపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రతినిధి నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ తన దరఖాస్తులో స్థానిక సంస్థల ఎన్నికల లో జిల్లాలో రిజర్వేషన్ ప్రకారం బి.సి. లకు స్థానాలను కేటాయించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





## 2025 రిజర్వేషన్ల ప్రక్రియ పునఃపరిశీలన

**ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల రిజర్వేషన్ల ప్రక్రియను రాజ్యాంగ నిబంధనలు, తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ చట్టం, జనాభా ప్రాతిపదిక, మరియు బి.సి. డెడికేషన్ కమిషన్ నివేదికలను పరిగణలోకి తీసుకొని పునఃపరిశీలించినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల విషయంలో వారి జనాభాకన్నా తక్కువగా రిజర్వేషన్లు ఉండకూడదని, అదే సమయంలో మొత్తం రిజర్వేషన్లు 50 శాతాన్ని మించకూడదని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలోని 473 గ్రామపంచాయతీలు మరియు 3,870 వార్డు సభ్యుల స్థానాలకు ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్న నియమావళి ఆధారంగా రిజర్వేషన్ ప్రక్రియ పునఃపరిశీలన పూర్తిచేసినట్లు తెలిపారు. అలాగే కొన్ని నమూనా రిజర్వేషన్లలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కేటాయించిన రిజర్వేషన్లు 50 శాతం పరిమితిని మించేందుకు అవకాశం ఉన్నందున, ఆ స్థానాల్లో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్లు కేటాయించలేని పరిస్థితి ఏర్పడిందని వివరించారు. తదుపరి రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలు, ఆదేశాల మేరకు అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

## విద్యుత్ స్తంభాలను ఢీకొన్న లారీ

**వ్యవసాయ పొలాలకు విద్యుత్ అంతరాయం**



**బోథ్, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని పొచ్చెర గ్రామ సమీపంలో సోమవారం రాత్రి విద్యుత్ స్తంభాలను లారీ ఢీకొన్న ఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పొచ్చెర గ్రామ సమీపంలో ప్రమాదవశాత్తు లారీ విద్యుత్ స్తంభాలను ఢీ కొనడంతో రెండు స్తంభాలు విరిగిపోయి క్రింద పడిపోయాయని, ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదని అన్నారు. అయితే ప్రమాద సమయంలో ఎవరూ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. ఈ విషయం పై పొచ్చెర విద్యుత్ ఉద్యోగి రవిని అడగగా లారీ ఢీ కొనడంతో రెండు విద్యుత్ స్తంభాలు పడిపోవడంతో పాటు వైర్లు కూడా క్రింద పడటంతో వ్యవసాయ పొలాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని అన్నారు. అయితే విద్యుత్ పునరుద్ధరణ పనులు మంగళవారం చేపడతామని తెలిపారు.

## ఫిర్యాదులపై తక్షణ చర్యలు చేపట్టాలి



**ఆదిలాబాద్, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**

ప్రజా ఫిర్యాదులపై తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన 14 మంది ఫిర్యాదుదారులు నేరుగా ఎస్పీకి తమ సమస్యలను విన్నవించుకున్నారు. తక్షణమే స్పందించిన జిల్లా ఎస్పీ సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా బాధితుల సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. జిల్లా పోలీసు యంత్రాంగం 24 గంటలు ప్రజా రక్షణ భద్రత కోసం విధులు నిర్వర్తిస్తుందని, అత్యవసర సమయాలలో డయల్ 100 ద్వారా పోలీసు సహాయాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లావ్యాప్తంగా మండలాలలో మారుమూల గ్రామాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగిన వాటి సమాచారం తెలియజేయాలను కున్నవారు 8712659973 నెంబర్‌కు వాట్సాప్ ద్వారా సమాచారం అందించాలని తెలిపారు. ఈ వాట్సాప్ నంబర్ నేరుగా జిల్లా ఎస్పీచే నిర్వహించబడుతుందని, వారి సమాచారం వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. ప్రజా ఫిర్యాదుల విభాగంలో సమస్యలను తెలియజేసిన ఫిర్యాదుదారులు కుటుంబకలహాలు, భార్యాభర్తల కలహాలు భూ సమస్యలు కేసుల పరిష్కారం కేసుల స్థితిగతులు తదితర అంశాలపై వారి సమస్యలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీసీ కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిణి జైస్వాల్ కవిత, సిబ్బంది వామన్ తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్ ఎన్నికలను బహిష్కరిస్తాం

**బీసీ సంఘం నాయకులు**

**జన్నారం, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**

స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రస్తుతం జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్లలో బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం మొండి చేయి చూపెట్టిందని, బీసీ సంక్షేమ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరు చంద్రయ్య, మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు కాసెట్టి లక్ష్మణ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ప్రజావాణిలో తమకు రిజర్వేషన్లు తక్కువగా వచ్చాయని జనాభా దామాషా ప్రకారం, తమకు రావలసిన రిజర్వేషన్లను ఇవ్వాలని ఎంపీడీవో ఉమర్ షరీఫ్‌కు వినతి పత్రం అందించారు. అనంతరం మండల కేంద్రంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చి, మోసం చేసిందన్నారు. జన్నారం మండలంలో మొత్తం 29 గ్రామపంచాయతీలు ఉండగా, కేవలం రెండు గ్రామపంచాయతీలే బీసీలకు రిజర్వ్ చేయడం సరైంది కాదన్నారు. రెండు గ్రామపంచాయతీలో అయితే కనీసం బీసీలు ఒక్కరు కూడా వార్డ్ మెంబర్ పోటీ చేయ లేకుండా రిజర్వేషన్లు ఉన్నాయి అన్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి, బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లను ప్రకటించాలన్నారు. లేకుంటే జన్నారం మండలంలోని అన్ని గ్రామపంచాయతీలో సర్పంచ్ ఎన్నికలను బహిష్కరిస్తామన్నారు. రాస్తారోకో నిర్వహిస్తున్న సమయంలో రోడ్డుకిరువైపుల భారీగా వాహనాలు నిలిచిపోవడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి, సంఘ నాయకులతో మాట్లాడారు. సమస్యను ఉన్నత అధికారులకు దృష్టికి తీసుకెళ్తామనడంతో రాస్తారోకోను విరమించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో-కన్వీనర్లు కడారుల నరసయ్య, కొంతం శంకరయ్య, బాలసాని శ్రీనివాస్ గౌడ్, ఆడెపు లక్ష్మీనారాయణ, సులువ జనార్ధన్, ఆంధ్రా పురుషోత్తం, వాసాల నరేష్, వైస్ మాజీ ఎంపీపీ సుతారి వినయ్ కుమార్, ఇప్ప రాకేష్, అప్పల జలపతి దాసరి రాజన్న మహేష్, సంద గోపాల్, ఉప్పు చంద్రశేఖర్, వీరికి సీపీఐ(ఎం) నాయకులు మద్దతులు ప్రకటించారు. సీపీఐ(ఎం) పార్టీ జిల్లా నాయకులు కనికారం అశోక్, మగ్గిడి జయ, తదితర బీసీ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలో చేపట్టిన ఇందిరా మహిళా శక్తి భవన్, ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో చేపట్టిన ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను సందర్శించి నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణాన్ని చేపట్టిందని తెలిపారు. అనంతరం కాలేజ్ రోడ్డులో కొనసాగుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం వైద్యరంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సాధించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో జిల్లా కేంద్రంలో చేపట్టిన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు, గుత్తేదారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## వడ్డీ లేని రుణాల పంపిణీ ద్వారా

# మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి

### కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్సులో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**మంచిర్యాల, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)** మహిళలకు వడ్డీలేని రుణాల పంపిణీ ద్వారా ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరుగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సి ఈ ఓ దివ్య దేవరాజన్, ప్రణాళిక శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధ ప్రకాష్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, గ్రామీణ అభివృద్ధి అధికారులు, గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగా ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. చీరల నాణ్యత బాగుందని ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని తెలిపారు. మహిళల అభివృద్ధికి మరో అడుగు ముందుకు వేస్తూ వడ్డీ లేని రుణాలు మహిళలకు పెద్ద ఎత్తున అందించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ నెల 25వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా మరొక విడత పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, ప్రతి శాసనసభ నియోజకవర్గంలో మహిళా సమాఖ్యలను భాగస్వామ్యం చేస్తూ నిధుల విడుదల కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ చీరల పంపిణీ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతుందని, వడ్డీ లేని రుణాలు ప్రభుత్వ హయాంలో పునః ప్రారంభించడం జరిగిందని తెలిపారు. మహిళా సమాఖ్య సభ్యులు ప్రభుత్వం చేపట్టిన



కార్యక్రమాలను విజయవంతం చేసే దిశగా సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. వడ్డీ లేని రుణ పథకంలో భాగంగా 304 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగిందని, మండల, గ్రామ సమాఖ్య సభ్యులతో నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో సమావేశాలు నిర్వహించాలని, ప్రతి సభ్యురాలికి నగదు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి శాసనసభ నియోజకవర్గంలో నిర్వహించే వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంపై ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. రెండు పడక గదుల ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలని, ఇల్లు లేని అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే కేటాయించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని శాసనసభ్యులు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సమాఖ్య సభ్యుల సమన్వయంతో విజయవంతం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణకు సహకరించండి

**మందమర్రి, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)** మందమర్రిలో ఆర్కెపి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ (ఫేజ్-2) కొరకు డిసెంబర్ 3వ తేదీన నిర్వహించనున్న పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణపై జీఎం రాధాకృష్ణ అధ్యక్షతన యూనియన్ నాయకులతో సమీక్షా సమావేశం జరిగింది. సింగరేణి అభివృద్ధికి, ఉపాధి పొందుతున్న ప్రతి ఒక్కరి అభివృద్ధికి సహకరించాలని నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా దత్తాత్రేయ స్వామి ఉత్సవాలు

**ఖానాపూర్, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)** ఖానాపూర్ మండలం బాదనకుర్తి గ్రామంలో దత్తాత్రేయ స్వామి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా సోమవారం కార్యక్రమంలో యాగ యజ్ఞాలు, పల్లకి సేవ కార్యక్రమాలు ప్రారంభమైనట్లు ఆలయ కమిటీ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దీక్షాపరులు పాల్గొన్నారు. మంగళవారం జాతర మహోత్సవం జరుప తలపెట్టినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## జిల్లా కలెక్టర్ కృషి అభినందనీయం

**మంచిర్యాల, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)** కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి 6వ జల పురస్కారాలలో భాగంగా మంచిర్యాల జిల్లాకు జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకువచ్చి న జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మహిళా సంఘాల సభ్యులతో కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ స్థాయి పురస్కారాలలో మొదటి 3 స్థానాలలో మంచిర్యాల జిల్లా స్థానం సంపాదించి అవార్డుతో పాటు 2 కోట్ల రూపాయల నగదు పురస్కారాన్ని పొందింది.



## విద్యుత్ సబ్సిడీని అందించాలి



**ఇంద్రవెల్లి, జన్నారం, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో ఆరు గ్యారంటీల దరఖాస్తులను గతంలో స్వీకరించిందని, కానీ చాలా మందికి విద్యుత్ సబ్సిడీ రావడం లేదని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆత్రం తనుష్ అన్నారు. సోమవారం విద్యుత్ సబ్సిడీ చెల్లించాలని వాల్గొండ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఇంద్రవెల్లి మండల ఎంపీడీవోకి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అప్పట్లో చాలా మంది లబ్ధిదారులకు కరెంటు మీటర్లు లేకపోవడంతో గృహ జ్యోతి పథకం కింద వారి వివరాలను పొందుపరచలేదన్నారు. ఈ మధ్యకాలంలో కొత్తగా ఇండ్లల్లో కరెంటు మీటర్లను బిగించారనీ, అయినప్పటికీ గ్రామస్థాయి అధికారులు లబ్ధిదారులను గుర్తించి వారి వివరాలను ఇప్పటివరకు ఆన్లైన్లో నమోదు చేయలేదన్నారు. దీనివల్ల పేద ప్రజలు 200 యూనిట్ల ఉచిత కరెంటు లబ్ధిని పొందలేకపోతున్నారు. కాబట్టి కొత్తగా మీటర్లు ఉన్న వారిని గుర్తించి గృహ జ్యోతి పథకం కింద వివరాలను నమోదు చేసి లబ్ధి చేకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ నాయకులు కినక లచ్చు, ఆత్రం భీమ్రావు, తినక ముపతిరావు, భీమ్రావు మెస్రం చిత్తూ, సోనేరావు, జ్యోతిరావు, మోహన్, దేవరావు పాల్గొన్నారు.



## రిజర్వేషన్ల ప్రక్రియ పున:పరిశీలన

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)** రాజ్యాంగ నిబంధన, తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ చట్టం, జనాభా ప్రాతిపదికన ప్రకారం ఎస్.సి., ఎస్.టి. రిజర్వేషన్ వారి జనాభా సంఖ్య కంటే తక్కువగా ఉండ కూడదని, అదే విధంగా మొత్తం రిజర్వేషన్స్ 50 శాతానికి మించకూడదని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికలు 2025 సందర్భంలో బి.సి. డెడికేషన్ కమిషన్ నివేదిక ఆధారంగా జిల్లాలోని సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు రిజర్వేషన్ల ప్రక్రియ పునః పరిశీలన చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 306 గ్రామపంచాయతీలు, 2 వేల 680 వార్డు సభ్యుల స్థానాలకు ప్రభుత్వ ఉత్తర్వులలో పేర్కొన్న నియమావళి ప్రకారం రిజర్వేషన్ ప్రక్రియ పునః పరిశీలన చేయడం జరిగిందని తెలిపారు. భీమారం మండలంలో ఎస్.సి. 30.2 శాతం, ఎస్.టి. 20.15 శాతం (మొత్తం 50.35 శాతం) బి.సి. 0, కాసిపేట మండలంలో ఎస్.సి. 21.06 శాతం, ఎస్.టి. 29.40 శాతం (మొత్తం 50.46 శాతం), బి.సి. 0, కోటపల్లి మండలంలో ఎస్.సి. 37.77 శాతం, ఎస్.టి. 9.63 శాతం (మొత్తం 47.4 శాతం) , బి.సి. 0, మందమర్రి మండలంలో ఎస్.సి. 33.41 శాతం, ఎస్.టి. 16.39 శాతం (మొత్తం 49.8 శాతం), బి.సి. 0, నెన్నెల మండలంలో ఎస్.సి. 29.96 శాతం, ఎస్.టి. 15.20 శాతం (మొత్తం 45.16 శాతం), బి.సి. 0, ప్రకారంగా నమూనా రిజర్వేషన్లలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు కేటాయించినట్లయితే నిబంధనల ప్రకారం 50 శాతం రిజర్వేషన్ దాటుతుందని, ఈ కారణంగా వెనుకబడిన తరగతులకు (బి.సి.లకు) రిజర్వేషన్ల కేటాయింపు జరగడం లేదని తెలిపారు. తదుపరి రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## వృద్ధులకు దుప్పట్లు, యువతకు వాలీబాల్ కిట్ పంపిణీ చేసిన ఎస్పీ

**కెరమెరి, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)** మండలంలోని జోడేఘాట్ పంచాయతీలోని కోలంగూడ గ్రామంలో సోమవారం “పోలీసులు మీకోసం” కార్యక్రమం జరిగింది. జిల్లా ఎస్పీ నితిక పంత్ ముఖ్య అతిథిగా హాజరై వృద్ధులకు 50 దుప్పట్లు, యువతకు వాలీబాల్ కిట్ పంపిణీ చేశారు. మారుమూల గిరిజనుల భద్రతకు పోలీసు శాఖ ప్రాధాన్యత ఇస్తుందని, గ్రామాలకు తరచూ చేరుకుని సమస్యలు తెలుసుకుంటామని ఎస్పీ తెలిపారు. గ్రామ పెద్దలు, యువత అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.







# విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాలల ద్వారా విద్యార్థులకు ప్రయోగాత్మక విద్య అందుతుంది

## జిల్లా ఇంచార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావు

**సోన్, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**

విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాలల ద్వారా విద్యార్థులకు ప్రయోగాత్మక విద్య అందుతుందని రాష్ట్ర ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం సోన్ మండలం లెఫ్ట్ పోచంపాడు గ్రామంలోని బాలికల ప్రభుత్వ సాంఘిక సంక్షేమ పాఠశాల, కళాశాలలో 13.50 లక్షల వ్యయంతో నెలకొల్పిన విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాలను మంత్రి జూపల్లి, అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జ పటేల్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ లతో కలిసి ప్రారంభించారు. విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాలను ప్రారంభించిన మంత్రి, ల్యాబ్ లోని పరికరాలను పరిశీలించారు. మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలు పెంపుదల కొరకు ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాలల ద్వారా విద్యార్థుల పరిజ్ఞానం పెంపొందడమే కాకుండా, వారిలో విజ్ఞాన శాస్త్రం పై జ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్న కుతూహలం పెరుగుతుందని అన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులకు ఈ ల్యాబ్ ను చక్కగా ఉపయోగి, వారి పరిజ్ఞానం పెరిగేలా బోధనలు జరపాలన్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ, ల్యాబ్‌లో పొందుపరిచిన పరికరాల వివరాలను వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో మెరుగైన విద్యను విద్యార్థులకు అందించేలా ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళుతుందని అన్నారు. విద్యార్థులకు సైన్సు పట్ల పరిజ్ఞానం పెంపొందేలా విద్యాబోధన అందాల అన్న ముఖ్య ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలల్లో విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాలలను నెలకొల్పుతున్నామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. ఈ ల్యాబ్‌ల ద్వారా విద్యార్థుల్లో కొత్త విషయాలు నేర్చుకోవాలన్న తపన అలవరుతోందని వివరించారు. అంతకు ముందు, 30 లక్షల రూపాయల అంచనా వ్యయంతో పాఠశాలకు సంబంధించి, పలు మౌలిక వసతుల కల్పన, మరమ్మత్తులకు సంబంధించిన పనులను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే కలెక్టర్, తదితరులు భోజనం చేశారు. ఈ కార్యక్రమానికి వచ్చిన మంత్రికి అధికారులు విద్యార్థులు పుష్పగుచ్చాలను ఇచ్చి, ఎన్ సిసి విద్యార్థులు బ్యాండ్ మేళాలతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో నిర్మల్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సయ్యద్ అర్జుమంద్ అలీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమా భీమ్ రెడ్డి, డీఈవో భోజన్న, జెడ్పీ సీఈవో గోవింద్, ఎంపీడీవో సురేష్, అధికారులు పాల్గొన్నారు.ర



## దుప్పట్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే


**బెల్లంపల్లి, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి మండలంలోని పెద్దబూద గ్రామంలో సోమవారం రాత్రి పోలీసుల ఆధ్వర్యంలో నిరుపేదలకు ఎమ్మెల్యే గడ్డం వినోద్ శాలి దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కారుకూరి రామ్ చందర్, బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్, బెల్లంపల్లి రూరల్ సీఐ హనూక్, తాళ్ల గురజాల ఎస్సై రామకృష్ణ, నెన్నల్ ఎస్ఐ ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## కాసిపేటలో బీసీలకు రిజర్వేషన్లు కేటాయించాలి

**కాసిపేట, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలో సర్పంచ్ స్థానాలు బీసీలకు రిజర్వేషన్లు కేటాయించాలని కాసపేట మండల బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఆత్మ చైర్మన్ రౌతు సత్తయ్య, మాజీ సర్పంచ్ దుస్స చందు బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్‌కు వినతి పత్రం అందించారు. మండలంలో ఒక్క గ్రామ పంచాయతీ కూడా బీసీకి కేటాయించలేద న్నారు. 2019లో బీసీలకు రెండు గ్రామ పంచాయతీలు కేటాయించగా ఇప్పుడు కనీసం ఒక్క సీటు కేటాయించలేదన్నారు. కాసిపేట మండలంలో అత్యధిక జనాభా ఉన్న బీసీలకు ఒక్క సీటు కూడా కేటాయించకపోవడం సరైంది కాదన్నారు. కార్యక్రమంలో నాయకులు తిరుపతి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

## క్రీడలతో ఉజ్వల భవిష్యత్
## కార్మెల్ అకాడమి డైరెక్టర్, ఫాదర్ డాక్టర్ జీవీఆరెక్స్

**మందమర్రి, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**



విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని కార్మెల్ అకాడమి డైరెక్టర్, ఫాదర్ డాక్టర్ జీవీఆరెక్స్ తెలిపారు. సోమవారం పట్టణంలోని కార్మెల్ పాఠశాలలో ఇంటర్ స్టేట్ క్రీడల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వళన చేశారు. ఈ సందర్భంగా ఆయా జిల్లాల నుంచి వచ్చిన టువంటి క్రీడాకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ పోటీలు ప్రదానంగా 8, 9, 10వ తరగతి విద్యార్థులకు సంబంధించినవని తెలిపారు. ఈ పోటీల్లో వాలీబాల్, ఖోఖో, బాస్కెట్‌బాల్, డ్రాయింగ్, డ్యాన్స్ పోటీలు ఉంటాయని, అంతేగాకుండా పోయెట్రీ ఉపన్యాసం పోటీలు కూడ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులు గెలుపోటములు ఒకే వి ధంగా తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు విద్యార్థులు వారు ఎంచుకున్న క్రీడలపై సాధన చేస్తేనే విద్యార్థులు విజయాలు సాదిస్తామన్నారు. క్రీడల తో క్రమశిక్షణ కలిగి ఉంటారని తెలిపారు ఉత్తమ ఫలితాలు, క్రీడల్లో విజ యాలతోపాటు పాఠశాలలకు మంచి పేరు ఉంటుందని తెలిపారు. మూ డు రోజుల పాటు జరిగే పోటీల్లో అందరికి మంచి వసతులు కల్పిస్తున్నా మని తెలిపారు. అనంతరం ఆయన క్రీడాకారులకు కరచాలనం అందించి పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మ హారాష్ట్ర నుంచి 30 పాఠశాలలకు చెందిన వెయ్యి మంది విద్యార్థులు హాజ రయ్యారు. బిషప్ జోషఫ్ టప్ ఆఫ్ పరంబత్, ప్రొఫెసర్ ఫ్రాన్సస్ జేవీఆర్, ప్రొఫెసర్ దూసి రవిశేఖర్, రజిత కాంచనలి పల్లి, హెల్త్‌కేర్ ప్రొవైడర్ నెదర్లాండ్ హజారయ్యారు. ఈపోటీలు ఉత్కంఠ భరితంగా సాగాయి. ప్రాంగణమంతా క్రీడాకారులతో కలకళలాడింది.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**ముథోల్ (భైంసా), నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**

పలు అభివృద్ధి పనులకు శిలాఫలకాలను ఆవిష్కరించిన రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యేలు పవార్ రామారావు పటేల్, వెడ్మ బొజ్జు పటేల్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్. భైంసా పట్టణంలోని కుబీర్ ఎక్స్ రోడ్ వద్ద సోమవారం రాత్రి, భైంసా నియోజకవర్గంలోని పలు గ్రామాల రోడ్ల నిర్మాణాలకు సంబంధించి, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యేలు పవార్ రామారావు పటేల్, వెడ్మ బొజ్జు పటేల్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌లతో కలిసి శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ షిండే ఆనంద్ రావు పటేల్, తదితరులు పాల్గొన్నారు.



## బాసరలో అనుమానాస్పదంగా వ్యక్తి, మహిళ


**ముథోల్, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**

ముథోల్ బాసర రైల్వే స్టేషన్ సమీపంలోని ఓ హోటల్లో అనుమానాస్పదంగా కనిపించిన ఓ వ్యక్తి, మహిళలను స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ముథోల్ సీఐ మల్లేష్, బాసర ఎస్‌హెచ్ఓ సాయికుమార్ ఘటనా స్థలానికి చేరుకుని ఇద్దరిని అదుపులోకి తీసుకొని విచారించారు. వారి వద్ద ఉన్న బ్యాగులను తనిఖీ చేయగా రూ. లక్ష విలువ గల ల్యాప్‌టాప్ దొరికినట్లు సీఐ వెల్లడించారు.



## కోటి మంది మహిళలను
# కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ స్వప్నం

### మంత్రి జూపల్లి కృష్ణారావు



**ముథోల్ (భైంసా), నవంబర్ 24 (ప్రభాత సమాచారం)** కోటిమంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ స్వప్నమని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం రాత్రి బైంసాలోని శ్రీ గౌరీ శంకర్ ఫంక్షన్ హాలులో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యేలు పవార్ రామారావు పటేల్, వెడ్మ బొజ్జు పటేల్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ లతో కలిసి పాల్గొన్నారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి మాట్లాడుతూ, మహిళల ఆత్మగౌరవం నిలబెట్టాలన్న ఉద్దేశంతో, 'మహిళల ఉన్నతి తెలంగాణ ప్రగతి' పేరుతో ఉచిత చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించామని అన్నారు. రాష్ట్రంలోని సబ్బండ వర్గాల ప్రజల సర్వతో ముఖాభివృద్ధి ధ్యేయంగా ఎన్నో పథకాలను అమలు పరుస్తుందని అన్నారు. నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం, వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, వంటి ఎన్నో పథకాల ద్వారా ప్రజల అభివృద్ధి సహకారం అవుతుందని అన్నారు. మహిళలకు అద్దె బస్సులను మహిళా సంఘాల ద్వారా అందిస్తుందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగో లేక పోయినా ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం అన్ని హామీలను నెరవేరుస్తుందని వివరించారు. మున్ముందు లబ్ధిదారులందరికి ఇందిరమ్మ ఇళ్లను కట్టిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నాణ్యవంతంగా జరగాలి ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు నాణ్యవంతంగా చేపట్టాలని ఎంపీ గోడం నగేష్ అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో దళారుల పాత్ర ఏమాత్రం ఉండకూడదని చెప్పారు. అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందించాలని వివరించారు. అర్హులైన మహిళలందరూ మహిళా సంఘాల్లో చేరేలా ప్రోత్సహించాలని ఎంపీ తెలిపారు.

**మహిళా సంఘాలు అన్నిట్లో ఉత్తమ స్థానంలో నిలుస్తున్నాయి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

జిల్లాలోని అన్ని మహిళా సంఘాలు అన్నిట్లో ఉత్తమ స్థానంలో నిలుస్తున్నాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. జిల్లాలో దాదాపు 8వేల మంది మహిళా సంఘాల సభ్యురాళ్లకు రుణాలు అందించామని తెలిపారు. జిల్లాకు చెందిన గణపతి సమాఖ్యకు జాతీయస్థాయిలో ఉత్తమ మహిళా సంఘ అవార్డు లభించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్న ప్రభుత్వ సంకల్పం నెరవేరేలా చర్యలు చేపట్టినట్లు వివరించారు.

**మహిళల అభివృద్ధి ప్రజా ప్రభుత్వం ప్రధాన లక్ష్యం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

మహిళల అభివృద్ధి ప్రజా ప్రభుత్వం యొక్క లక్ష్యమని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మహిళలు అభివృద్ధి చెందేలా ప్రభుత్వం ఎన్నో రకాల అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలుపరుస్తుందని అన్నారు. మహిళల ఆత్మగౌరవం పెంచాలన్న ఉద్దేశంతో 'మహిళల ఉన్నతి తెలంగాణ ప్రగతి' పేరు మీద ఇందిరా మహిళా శక్తి చీరలను పంచుతున్నామని అన్నారు. మహిళా సంఘాలలో సభ్యులుగా ఉన్న మహిళల కే కాకుండా 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు ఈ చీరను అందిస్తామని వివరించారు.

**కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్**

కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల



నిర్మాణం జరుగుతుందని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. మహిళా సంఘాల ద్వారా మహిళల ఉన్నతి సహకారం అవుతుందని ఎమ్మెల్యే తెలిపారు. మహిళలందరూ ప్రభుత్వాలు అందించే రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పలువురు మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. మహిళా సంఘాలకు 50 కోట్ల రుణాలతో పాటు, 8 కోట్ల 50 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులను లబ్ధిదారులకు అందించారు. కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందించారు. నిర్మల్ ఉత్సవాల కార్యక్రమానికి సంబంధించిన గోడ ప్రతులను ఈ వేదిక మీదు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డిఆర్డిఓ విజయలక్ష్మి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గంగామని, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.







## బెల్లంపల్లి ఏరియాలో
# ఈడీ పర్యటన

**రెబ్బెన, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి ఏరియాలో సింగరేణి ఈడీ వెంకన్న, జీఎం విజయభాస్కర్‌రెడ్డితో కలిసి సోమవారం పర్యటించారు. ఉదయం జీఎం కార్యాలయంలో అన్ని విభాగాల అధిపతులతో సమావేశం నిర్వహించారు. ఏరియా స్థితిగతులపై చర్చించారు. అనంతరం కైరిగూడ ఉపరితలగని వ్యూ పాయింట్ నుంచి గనిని పరిశీలించారు. బ్లాస్టింగ్ పనులు చేస్తున్న మహిళ ఉద్యోగులకు అభినందించారు. వట్టివాగు రక్షణ కట్టను పరిశీలించారు. అనంతరం గోలేటి సీహెచ్‌పీకి చేరుకుని మొక్కలు నాటారు. బొగ్గు డంపింగ్, దుమ్ము లేకుండా చేపడు తున్న చర్యలను వీక్షించారు. రైల్వే ట్రాక్, వాగన్ లోడింగ్ ప్రదేశాన్ని చూసి అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో పీఓ నరేందర్, ఇంజనీర్ కృష్ణమూర్తి, ఎస్ఓటు జీఎం రాజమల్లు, వీరన్న, సీహెచ్‌పీ ఇన్‌చార్జి కోటయ్య, మేనేజర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# దుబాయ్‌లో హత్యకు గురైన వ్యక్తి భార్యకు ప్రీ ప్రైమరీ టీచర్ ఉద్యోగం

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతోనే

**నిర్మల్, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, దుబాయ్‌లో హత్యకు గురైన ఒక తెలంగాణ కార్మికుడి భార్యకు ప్రభుత్వం అండగా నిలిచింది. ఈ మేరకు నిర్మల్ జిల్లాలో ప్రీ ప్రైమరీ టీచర్ ఉద్యోగం ఇచ్చింది. ఇటీవల ఆమె హైదరాబాద్‌లోని సీఎం ప్రవాసీ ప్రజావాణిలో, తెలంగాణ ప్రభుత్వ నియమిత ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డిని కలిసి ఉద్యోగం ఇవ్వాలని వినతిపత్రం సమర్పించిన నేపథ్యంలో సీఎంఓ చొరవతో ఫైలు వేగంగా కదిలింది.

**సీఎం చొరవతోనే...**

దుబాయ్‌లోని ఒక బేకరీలో సహోద్యోగి అయిన ఓ పాకిస్తాన్ ఉన్మాది చేతిలో ఏప్రిల్ 11న నిర్మల్ జిల్లా సోన్ మండల కేంద్రానికి చెందిన అష్టపు ప్రేమ్ సాగర్, జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం దమ్మన్నపేటకు చెందిన స్వర్గం శ్రీనివాస్‌లు హత్య చేయబడ్డారు. ఈ క్రమంలో మృతుడు అష్టపు ప్రేమ్ సాగర్ భార్య ప్రమీల తనను ఆదుకోవాలని




ప్రవాస భారతీయుల సంక్షేమ అడ్వైజరీ బోర్డు సభ్యుడు నిర్మల్‌కు చెందిన స్వదేశ్ పరికిపండ్ల సహకారంతో ప్రభుత్వాన్ని వేడుకున్నారు. సీఎంఓ చొరవతో సోమవారం నిర్మల్ జిల్లా సోన్ మండలం కూచంపల్లి ప్రభుత్వ పాఠశాలలో సుజాత ప్రీ ప్రైమరీ టీచర్‌గా ఉద్యోగంలో చేరారు. ప్రభుత్వం తనను ఆదుకోవడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. తనకు ప్రభుత్వం తరఫున ప్రీ ప్రైమరీ టీచర్ ఉద్యోగం వచ్చేందుకు సహకరించిన బోర్డు సభ్యుడు స్వదేశ్ పరికిపండ్లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రాథమిక పాఠశాలను ప్రారంభించిన ఎంఈఓ

**కుభీర్, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**



మండలంలోని నిగ్వ గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన పూర్వ ప్రాథమిక పాఠశాలలు నిర్మల్ జిల్లాలో 13 పాఠశాలలు ఉండగా అందులో కుభీర్ మండలంలోని నిగ్వ గ్రామం ఎంపిక కావడంతో సోమవారం మండల విద్యాధికారి విజయ్‌కుమార్ ప్రారంభించారు. దీంతో గ్రామంలో ఉన్న చిన్న పిల్లలు ఎల్‌కెజి, యూకెజిలలో చదువు కునేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం రూపుదాల్చింది. మొదటి దశలో ఒకటి, తరువాత మిగిలిన అన్ని పాఠశాలలో పూర్వ ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని ఎంఈవో విజయ్‌కుమార్ అన్నారు.



## డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల
# సమస్యను పరిష్కరించండి

**ఖానాపూర్, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**

ఖానాపూర్ మున్సిపాలిటీలో గల డబుల్ బెడ్ రూమ్ గృహాల్లో అనర్హులను తొలగించి అర్హులకు ఇల్లు కేటాయించే విషయంలో సమస్యను త్వరగా తేల్చాలని కోరుతూ సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ, ఎంసిపిఐ(యు) డబుల్ బెడ్ రూమ్ సాధన కమిటీ ఆధ్వర్యంలో నిర్మల్ కలెక్టరేట్లో సోమవారం గ్రీవెన్స్‌లో వినతిపత్రం ఇచ్చారు. ఈ మేరకు ఆ సంఘాల నాయకులు సునారికారి రాజేష్, అల్లెపు పీటర్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ గృహాల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇండ్లను కేటాయించారని గత కొన్ని నెలలుగా అధికారుల దృష్టికి రాతపూర్వకంగా తీసుకువచ్చినప్పటికీ సమస్యను తేల్చకుండా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా నిజమైన అర్హులకు లబ్ధి చేరకుండా చేస్తున్నారని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించి అధికారులు అర్హులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. అర్హులకు కాకుండా అనర్హులకు ఇండ్లను కేటాయించడం శోచనీయమని, ఈ సమస్య తొందరగా పరిష్కారం చేసి నిరుపేదలకు ఇల్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గం లింగన్న, తోటరాధ, కమల ఉన్నారు.






# కోటీ మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## జిల్లా ఇంచార్జీ జూపల్లి కృష్ణారావు

**బోథ్, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**
మహిళల సాధికారత, ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోందని రాష్ట్ర మంత్రి, జిల్లా ఇన్‌చార్జి జూపల్లి కృష్ణారావు తెలిపారు. సోమవారం బోథ్ పరిచయ గార్డెన్‌లో నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కు గ్యాస్ సిలిండరు, ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలు ఇప్పటికే అమల్లో ఉన్నాయని వివరించారు. కోటీ మహిళలను కోటీశ్వరులు చేయడం లక్ష్యం గా ప్రభుత్వం పని చేస్తుందని, మహిళలను ఆర్థికంగా మరింత బలపడేలా ప్రభుత్వ ప్రణాళికలు అమలు అవుతున్నాయని పేర్కొన్నారు. మహిళలకు వడ్డీలేని రుణాలు, పెట్రోల్ బంకుల యాజమాన్యం, సోలార్ ప్లాంట్లు, బస్సుల యాజమాన్యం వంటి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. 18 ఏళ్లు దాటిన అర్హులైన ప్రతి మహిళకు చీర అందేలా పర్యవేక్షణ జరుగుతోందని మంత్రి స్పష్టం చేశారు. సామాజిక చెడు అలవాట్లు, అధిక అప్పులు, కార్పొరేట్ పాఠశాలలు, ఆసుపత్రుల ఖర్చులు, పెండ్లిళ్లలో ఆడంబరాలు ప్రజలను ఆర్థికంగా దెబ్బతీస్తున్నాయని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. పొదుపు అలవాటు చేసుకోండి, ప్రభుత్వ పథకాల ప్రయోజనం పొందండని మహిళలకు సూచించారు. రాష్ట్రంలో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి 22 వేల కోట్లు కేటాయించామని, ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇళ్ల పనులు వేగంగా కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో అమలు అవుతున్న పథ కాలు ఇప్పటికే లక్షలాది కుటుంబాలకు ప్రయోజనం చేకూ రుస్తున్నాయని మంత్రి వెల్లడించారు. మహిళల ఆదాయ వనరులను పెంపొందించేందుకు, యజమానులను చేసేం దుకు ఆర్టీసీ బస్సులు, సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రోల్ పం పుల ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. కార్యక్ర మంలో భాగంగా మహిళలకు చీరలు, మహిళా సంఘాలకు రుణాలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రొసీడింగ్స్, కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఎంపీ జి. నాగేశ్, ఎమ్మెల్యే అనిల్ జాదవ్, డీసీసీబీ చైర్మన్ బోజరెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ గంగారెడ్డి, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఐటిడిఏ పీఓ యువరాజ్ మర్మాట్, ఆర్డీవో స్రవంతి, డీఆర్‌డీఓ రవీందర్, అధికారులు పాల్గొన్నారు.



## మహిళ మృతికి కారణమైన
# ఆటో డ్రైవర్‌కు 10 ఏళ్ల శిక్ష

**బోథ్, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలో ఓ మహిళ మృతికి కారణమైన ఆటో డ్రైవర్‌కు పది సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ. 8500 జరిమానాను అసిస్టెంట్ సెషన్స్ న్యాయమూర్తి సిఎం రాజ్యలక్ష్మి విధించినట్లు సోమవారం ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. 24 మార్చి, 2021న బోథ్ గ్రామస్తురాలైన బాధితురాలు పవర్ నిర్గుణ సోనాలలో కూరగాయలు అమ్మి తిరిగి ఆటోలో బోథ్‌కు వస్తున్న క్రమంలో మద్యం సేవించి ఉన్న ఆటో డ్రైవర్ షేక్ జావిద్ పాషా ఆటోలో బోథ్ పట్టణానికి చెందిన కొంతమందితో బోథ్ వైపు వస్తున్న క్రమంలో అజాగ్రత్తతో నిర్లక్ష్యంగా ఆటోని నడుపుతూ టివిటి గ్రామం వద్ద ఎదురుగా వస్తున్న ఆటోని ఢీకొట్టగా రెండు ఆటోలు పల్టీలు కొట్టి ఆటోలో ఉన్న ప్రయాణికులకు గాయాలయ్యాయి. అందులో ప్రయాణిస్తున్న బాధితురాలు పవర్ నిర్గుణ తీవ్ర గాయాలపాలై అధిక రక్తస్రావంతో ఆస్పత్రికి తరలించే క్రమంలో మృతి చెందింది. ఈ సంఘటన పై బాధితురాలి కొడుకు పవర్ అరవింద్ బోథ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై రాజు కేసు నమోదు చేశారు. ఈ కేసు నందు నేరం రుజువు కావడంతో వాదనలు విన్న అసిస్టెంట్ సెషన్స్ న్యాయమూర్తి సీఎం. రాజ్యలక్ష్మి ముద్దాయి అయిన ఆటో డ్రైవర్‌కు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూ 85 00/- జరిమానాను విధించినట్లు అధికారులు తెలిపారు. ఈ కేసు నిరూపణలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# భవన నిర్మాణ కార్మికుల బీమా పెంపు

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**
భవన, ఇతర నిర్మాణ కార్మికులకు సంబంధించిన బీమా పెంచడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో మంచిర్యాల రాజ్యసభ మండల అధికారి శ్రీనివాస్ రావు, సహాయ కార్మిక కమిషనర్ పి.నరసింహస్వామి, అధికారులతో కలిసి బీమా పెంపు సంబంధిత గోడ ప్రతులు, కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భవన, ఇతర నిర్మాణ రంగాల కార్మికులకు సంబంధించిన ప్రమాద బీమా క్రింద లబ్ధి మొత్తాన్ని 6 లక్షల రూపాయల నుండి 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందని, సహజ మరణం క్రింద లబ్ధి మొత్తాన్ని 1 లక్ష రూపాయల నుండి 2 లక్షల రూపాయల వరకు పెంచడం జరిగిందని తెలిపారు. డిసెంబర్ 3వ తేదీ వరకు మంచిర్యాల సహాయ కార్మిక శాఖ అధికారులు మండలాల వారీగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి కార్మికులకు ప్రమాద బీమా ఆవశ్యకతపై వివరించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన కార్మికులు మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రమాదవశాత్తు పూర్తి శాశ్వత అంగవైకల్యం కలిగిన వారికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం, ప్రమాదవశాత్తు పాక్షిక శాశ్వత అంగవైకల్యం కలిగిన వారికి 4 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. వివరాల కొరకు సహాయ కార్మిక అధికారి కార్యాలయాలను సంప్రదించవచ్చని తెలిపారు. సహాయ కార్మిక అధికారి సత్యనారాయణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఇందన్‌పల్లి అటవీ కార్యాలయానికి పాలగొరి బాధితులు

## బెయిల్‌పైన విడుదలైన 26 మంది

**జన్నారం, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**
ఇందన్‌పల్లి రేంజ్‌లోని పాలగొరి శివారులో చెట్లు నరికి జైలుకి వెల్లి కండీషన్ బెయిల్ పైన విడుదల అయిన 26 మంది హాజరు అయ్యి సంతకాలు పెట్టడం జరిగిందని ఎఫ్ఆర్ఓ లక్ష్మీనారాయణ తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. 26 మందికి కోర్టు షరతులతో కూడిన కండిషన్ బెయిల్ ఇచ్చిందన్నారు. ఇందులో ముద్దాయిలు ఎక్కడ చెట్లు నరికినా కోర్ట్ధిక్కారణ కింద బెయిల్ రద్దు అవుతుందన్నారు. ప్రతి సోమవారం రేంజ్ కార్యాలయంలో హాజరై సంతకాలు పెట్టాలన్నారు. సాక్ష్యాలు మార్చరాదన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు, అనాధికార టేకు కలపను వాడాకూడదని, బిపివిసి, డబ్ల్యూపిసి లాంటి రెడీ మెట్ ధర్వాజలు, తలుపులు వాడుకోవాలన్నారు. అక్రమంగా చెట్టు నరికితే ఎంతటి వారైనా జైలుకు వెళ్లక తప్పదని హెచ్చరించారు. అడవులను సంరక్షించడంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.




# ప్రజావాణి అర్జీలను పరిష్కరించాలి

**ఆదిలాబాద్, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**
ప్రజావాణిలో భాగంగా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ ప్రాంతాల నుండి దరఖాస్తుదారుల అర్జీలను స్వీకరించిన అదనపు కలెక్టర్ శ్యామలాదేవి. పాల్గొన్న కలెక్టరేట్ ఏవో వర్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, దరఖాస్తుదారులు, తదితరులు పాల్గొన్నారు.



# రికార్డు బ్రేకింగ్ 'చికిరి'..



రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న పాన్-ఇండియా చిత్రం పెద్ది రిలీజ్ కాకముందే భారీ హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ సినిమాలో నుంచి ఇటీవల విడుదలైన 'చికిరి చికిరి' పాట ప్రేక్షకులను అద్భుతంగా ఆకట్టుకుంటూ రికార్డులు నమోదు చేస్తోంది.ఈ పాట విడుదలైన 16 రోజులకే అన్ని భాషల్లో కలిపి 100 మిలియన్ల (10 కోట్ల) వ్యూస్‌ను దాటింది. దీంతో రామ్‌చరణ్ అభిమానులు సోషల్ మీడియాలో భారీగా సెలబ్రేట్ చేస్తున్నారు. ఈ పాటకు వస్తున్న రెస్పాన్స్ రోజు రోజుకి పెరిగిపోతుంది.చికిరి పాటలోని హుక్ స్టెప్ ఇప్పుడు అన్ని ప్లాట్‌ఫారమ్‌ల్లో వైరల్ అవుతోంది. నిర్మాణ సంస్థ వెల్లడించిన వివరాల ప్రకారం, 5 లక్షల మందికి పైగా సోషల్ మీడియాలో ఈ స్టెప్‌ను రీక్రియేట్ చేసి రీల్స్, షార్ట్ వీడియోలు చేశారు. ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, ఫేస్‌బుక్ లాంటి ప్లాట్‌ఫారమ్స్ అంతా ఈ స్టెప్‌తో ఉన్న వీడియోలే నిండిపోయాయి.హీరో నితిన్ చిన్న కుమారుడు ఈ పాటకు చేతులను కదుపుతూ చేసిన క్యూట్ వీడియో కూడా అందరిని ఆకట్టుకుంటోంది. ఫ్యాన్స్ మాత్రమే కాదు, సెలబ్రిటీలలో కూడా ఈ పాట మంచి క్రేజ్‌ని సంపాదించింది."చికిరి చికిరి..." అంటూ సాగుతున్న ఈ ఫుల్ ఎనర్జీ సాంగ్‌కు ప్రముఖ సంగీత దర్శకుడు ఏ.ఆర్. రెహమాన్ స్వరాలు అందించారు. మోహిత్ చౌహాన్ తన ప్రత్యేకమైన గళంతో పాటను మరింత రొమాంటిక్, మెలోడిగా మార్చాడు. బాలాజీ రాసిన పదాలు ఈ పాటకు కొత్త అందాన్ని తెచ్చాయి.ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్న జాన్వీ కపూర్ అచ్చియమ్మ పాత్రలో కనిపించనుండటం కూడా ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతోంది. మొత్తం మీదపెద్ది సినిమా నుంచి వచ్చిన మొదటి సాంగే ఇంత పెద్ద సక్సెస్ సాధించడం విశేషం.

# నేను క్షేమంగానే ఉన్నా..



నటి శ్రద్ధాకపూర్ ప్రస్తుతం 'ఈఠా'లో నటిస్తోన్న విషయం తెలిసిందే. ఇటీవల ఈ సినిమా షూటింగ్‌లో ఆమె కాలుకు గాయమైంది. దీంతో అభిమానులు ఆందోళన చెందారు. తాజాగా తన హెల్త్ అప్‌డేట్‌ను శ్రద్ధా పంచుకున్నారు. విశ్రాంతి తీసుకుంటున్నట్లు తెలిపారు. ఒక అభిమాని గాయం ఎలా ఉందని పోస్ట్ పెట్టగా దానికి ఆమె రిప్లై ఇచ్చారు. "పెద్ద దెబ్బ ఏం కాదు.. కాలి కండరానికి దెబ్బ తగిలి కొంచెం ఫ్రాక్చర్ అయింది. డాక్టర్లు విశ్రాంతి తీసుకోమన్నారు. నేను క్షేమంగానే ఉన్నా. త్వరలోనే మీ ముందుకు వస్తాను" అని చెప్పారు.లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో 'ఈఠా' తెరకెక్కుతోంది. ఇటీవల నాసిక్‌లో ఒక భారీ సెట్ వేసి షూటింగ్ నిర్వహిస్తుండగా శ్రద్ధా కాలికి గాయమైంది. భారీ కాస్ట్యూమ్స్ ధరించి డ్యాన్స్ వేస్తుండగా ప్రమాదం జరిగింది. ఎడమ కాలుకు గాయం కావడంతో షూటింగ్‌ను కొన్ని రోజులు నిలిపివేశారు ఈ సినిమా కోసం ఆమె 15 కిలోల బరువు పెరిగినట్లు కూడా వార్తలు వచ్చాయి.

# నిఖిల్ 'స్వయంభు' రిలీజ్ డేట్ ఫిక్స్..!

హీరో నిఖిల్ సిద్ధార్థ ప్రధాన పాత్రలో నటిస్తున్న పీరియడ్ వార్ యాక్షన్ డ్రామా 'స్వయంభు' మళ్లీ వార్తల్లోకి వచ్చింది. చాలా రోజులుగా సినిమా నుంచి పెద్ద అప్డేట్ రాకపోయినా, ఈ రోజు మేకర్స్ అధికారికంగా విడుదల తేదీని ప్రకటించారు. 'కార్తికేయ 2'తో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న నిఖిల్ కొత్త సినిమా ఏ విధంగా ఉండబోతుందన్న ఆసక్తి అభిమానుల్లో ఇప్పటికే ఉంది.మొదటిసారి దర్శకుడిగా మారుతున్న భరత్ కృష్ణమాచారి ఈ సినిమాను దర్శకత్వం వహిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం 2026 ఫిబ్రవరి 13న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ముఖ్యంగా ఈ సినిమా ఒకటే కాదు, మొత్తం ఎనిమిది భాషల్లో విడుదల కావడం విశేషం - తెలుగు, హిందీ, తమిళ్, కన్నడ, మలయాళం, చైనీస్, స్పానిష్, అరబిక్ భాషల్లో ప్రేక్షకులకు అందుబాటులోకి రానుంది.సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తైందని టీమ్ వెల్లడించింది. విడుదల తేదీ ప్రకటించిన సందర్భంగా, ఒక చిన్న స్పెషల్ వీడియో 'రైజ్ ఆఫ్ స్వయంభు'ని కూడా విడుదల చేశారు. ఈ వీడియోలో సినిమా స్కేల్, యుద్ధ సన్నివేశాల గ్రాండ్ లుక్, నిఖిల్ గెటప్‌లా కొంత భాగం చూపించడంతో సినిమా పట్ల ఆసక్తి మరింత పెరిగింది. త్వరలో ప్రమోషన్లు పెద్ద స్థాయిలో ప్రారంభం కానున్నాయి.ఈ సినిమాలో సమ్యుక్తా, నభా నటేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇద్దరు నటీమణులు కూడా తమ పాత్రల్లో ప్రత్యేకంగా కనిపించబోతున్నారని సమాచారం. ఈ చిత్రాన్ని పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భువన్, శ్రీకర్ భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ప్రముఖ నిర్మాత టాగూర్ మధు ఈ సినిమాను ప్రెజెంట్ చేస్తున్నారు. నిర్మాణ విలువలు గొప్పగా కనిపించడానికి ప్రతి విభాగం చాలా కష్టపడి పనిచేసినట్టు టీమ్ చెబుతోంది.సినిమాటోగ్రఫీని ఫేమస్ కెమెరామన్ కె.కె. సెంటిల్ కుమార్ నిర్వహిస్తున్నారు. ఆయన ఇంతకుముందు భారీ చిత్రాల్లో పనిచేసిన అనుభవం ఉన్నందున 'స్వయంభు'కు కూడా అద్భుతమైన విజువల్ టచ్ ఇవ్వనున్నారని అభిమానులు భావిస్తున్నారు. సంగీతాన్ని రవీ బస్రూర్ కంపోజ్ చేస్తున్నారు. ఆయన యాక్షన్ సినిమాల బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌కు ప్రత్యేక గుర్తింపు పొందినందున, 'స్వయంభు'లో కూడా భారీ సౌండ్స్, ఇంపాక్ట్‌తో కూడిన మ్యూజిక్‌ను అందించనున్నారు. ప్రొడక్షన్ డిజైన్‌ను ఎం. ప్రభాహరన్, రవీంద్ర కలిసి చూసుకుంటున్నారు.




# మీ ప్రేమను మాటల్లో వర్ణించలేను



'దే దే ప్యార్ దే 2'తో అజయ్ దేవగణ్‌తో కలిసి ఇటీవలే తెరపై సందడి చేసింది అందాల తార రకుల్ ప్రీత్ సింగ్. ఇందులో ఆయేషా పాత్రలో కనిపించి సినీప్రియుల్ని ఆకర్షించింది. ఈ సందర్భంగా రకుల్ ఇన్‌స్టా వేదికగా ఓ పోస్ట్‌ను పంచుకుంది. "నా మనసు చాలా సంతోషంతో నిండిపోయింది. మీరు ఆయేషా పట్ల చూపిన ప్రేమ, ప్రశంసల గురించి నేను మాటల్లో వర్ణించలేను. నా కెరీర్‌లో ఈ పాత్ర చాలా ప్రత్యేక స్థానంలో ఉంటుంది. మా అద్భుతమైన బృందం లేకుండా ఇదంతా సాధ్యం కాదు. నన్ను ప్రోత్సహించిన మా టీమ్‌కు ధన్యవాదాల"ని అంది. బాలీవుడ్ నటీమణులు సామాజిక ఒత్తిడి లేకుండా కెరీర్‌ను, వ్యక్తిగత జీవితాన్ని ఎలా సమానంగా ముందుకు తీసుకెళ్తున్నారో వివరించింది. "వివాహం అయిన వెంటనే తల్లి కావాలనే మూస ధోరణీ పద్ధతులను ఎవరు సృష్టించారో నాకు తెలియదు కానీ.. మా ఇంట్లో మాత్రం ఎవరు ఇలా చేయలేదు. కానీ దీన్ని చాలా మంది నటీమణులు అధిగమించి తల్లిగా బాధ్యతల్ని నిర్వర్తిస్తూనే.. కెరీర్‌లో అగ్రస్థానంలో ఉన్నారు. అద్భుతమైన నటి అలియా భట్.. ఒక తల్లి. దీపిక, కియారా, కాజోల్.. ఇలా తల్లి అయినా కూడా వీరందరూ పనిచేస్తున్నారు. మహిళలు సరిహద్దుల్ని దాటారని అనుకుంటున్నా" అని చెప్పకొచ్చింది రకుల్.



# రికార్డు సృష్టిస్తోన్న 'లాలో'

భారీ బడ్జెట్ లేదు.. పాన్ ఇండియా స్థాయి కాదు.. అయినా రికార్డులు కొల్లగొడుతోంది. కథలో బలం.. మాటే ప్రచారంగా బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. గుజరాత్ చిత్రపరిశ్రమ చరిత్రలో ఎన్నడూలేని విధంగా రూ.100కోట్ల మార్క్ దిశగా పయనిస్తోంది. ఆ సినిమానే 'లాలో- కృష్ణ సదా సహాయతే' దాని బడ్జెట్ కేవలం రూ.50లక్షలే కావడం గమనార్హం. అది ఇప్పటికే నిర్మాతలకు భారీ లాభాలను తెచ్చిపెట్టిందని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.ఈ గుజరాతీ సినిమా ఏడువారాల క్రితం ఎటువంటి అంచనాలు లేకుండా థియేటర్లలో విడుదలైంది. అందుకు తగ్గట్టే తొలిరోజుల్లో దీనికి లభించిన ఆదరణ కూడా అంతంతే. క్రమంగా ఈ కథలోని బలం ఆ నోటా ఈనోటా వినిపించి, అదే పెద్ద ప్రచారమైంది. దాంతో వసూళ్లు పుంజుకున్నాయి. తొలివారం ఈ సినిమాకు రూ.26 లక్షలు రాగా.. మిగతా రెండు వారాలు లక్షల్లోనే వ్యాపారం జరిగింది. అసలు కథ నాలుగో వారం నుంచి మొదలైంది. ఆరోవారం పూర్తయ్యే సరికి రూ.70కోట్లకుపైగా రాబట్టింది. ఇప్పుడు ఏడోవారం విజయవంతంగా నడుస్తూ.. రూ.100కోట్ల దిశగా పరుగులు పెడుతోంది. 2019లో విడుదలైన 'చాల్ జీవీ లాయియే' ఇప్పటివరకు రూ.50కోట్లవరకు వసూలు చేసింది. అదే అత్యధిక వసూళ్లు సాధించిన గుజరాతీ సినిమా కావడం గమనార్హం. 'లాలో- కృష్ణ సదా సహాయతే' ఈ రికార్డును అధిగమించి, తొలి రూ.100 కోట్ల సినిమాగా చరిత్రకు సిద్ధమవుతోంది.ఈ చిత్రానికి అంకిత్ సఖియా దర్శకత్వం వహించగా.. రీవా రచ్, శ్రుహద్ గోస్వామి, కరణ్ జోషి, మిష్టి కడేచా తదితరులు నటించారు. గుజరాత్ ప్రజలను ఇంతగా ఆకట్టుకున్న ఈ సినిమా నవంబర్ 28న దేశవ్యాప్త విడుదలకు సిద్ధమవుతోంది. ఇప్పటికే హిందీ డబ్బింగ్ పూర్తయిందని మీడియా కథనాలు వెల్లడించాయి.ఈ చిత్రంలో లాలో పాత్రధారి ఒక రిక్షా డ్రైవర్. తన గతం కారణంగా ఎప్పుడూ కలత చెందుతూ ఉంటాడు. ఒకసారి అనుకోకుండా ఒక ఫామ్‌హౌస్‌లో చిక్కుకుపోతాడు. ఆ ఏకాంతంలో అతడికి కృష్ణుడి లీలలు ఆవిష్కృతమవుతుంటాయి. ఆ ఆధ్యాత్మిక చింతనతో ముక్తి మార్గంవైపు నడుస్తాడు. గతం తాలూకు బాధలు, తన మనసులోని అలజడిని దాటుకొని కొత్త ఆశలను ముందుకు పయనించడం ప్రారంభిస్తాడు.



# విద్యార్థుల భవిష్యత్తుపై మాదకద్రవ్యాల ప్రభావాన్ని నియంత్రించాలి

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**

విద్యార్థులు, యువత భవిష్యత్తుపై మాదకద్రవ్యాల ప్రభావాన్ని నియంత్రించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో మాదకద్రవ్యాల నియంత్రణపై డి.సి.పి. భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, జిల్లా ఆబ్కారీ - మద్యనిషేధ శాఖ అధికారి నందగోపాల్, జైపూర్, బెల్లంపల్లి ఎ.సి.పి.లు వెంకటేశ్వర్లు, రవికుమార్, డ్రగ్ ఇన్స్పెక్టర్ చందన, మానసిక వైద్య నిపుణులతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల ఉత్పత్తి, రవాణా, విక్రయం, వినియోగాలను నిరోధించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. మాదకద్రవ్యాలు, గంజాయి ఇతరత్రా మత్తుపదార్థాలు వినియోగించడం వల్ల కలిగే నష్టాలను అర్థమయ్యేలా ర్యాలీలు, వ్యాసరచన, చిత్రలేఖనం, క్లబ్ ఏర్పాట్లు ఇతర వివిధ రకాల పద్ధతుల ద్వారా అవగాహన కల్పించాలని, మానసిక వైద్య నిపుణులచే శిబిరాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే నష్టాలపై విద్యార్థులకు వివరించాలని, మాదకద్రవ్యాల నియంత్రణలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని, విద్యార్థుల అసాధారణ ప్రవర్తనను పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో డ్రగ్స్ రిహాబిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, బాధితులకు సేవలు అందించడం జరుగుతుందని, ఇన్ పేషెంట్ సేవలకు కావలసిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. మందుల దుకాణాలు, ఆసుపత్రులలో అందించే గుర్తించిన ప్రత్యేకమైన డ్రగ్స్‌పై రిజిస్టర్ నిర్వహించాలని, వైద్యుల సూచన మేరకు మాత్రమే మందులు విక్రయించాలని, మత్తు మందుల విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మెడికల్, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, ఐ.టి.ఐ., జూనియర్, డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాలు, మద్యం వినియోగం వలన కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థినీ, విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించాలని, గురుకులాలు, వసతిగృహాలు, అన్ని విద్యా సంస్థలలో ప్రహరీ, కారిడార్లు, పరిసరాలు స్పష్టంగా కనిపించే విధంగా సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. బెల్ట్ షాపులు, గుడుంబా స్థావరాలపై పోలీసులు, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని, అకస్మాత్తుగా కార్డన్ సెర్చ్ కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. చట్ట విరుద్ధంగా మద్యం, గంజాయి, సిగరెట్లను విక్రయించే లైసెన్స్ లేని దుకాణాలను సీజ్ చేయాలని తెలిపారు. మాదకద్రవ్యాల నియంత్రణలో అధికార యంత్రాంగం సమిష్టిగా పని చేయాలని తెలిపారు. డి.సి.పి. మాట్లాడుతూ జిల్లాలో నమోదైన మాదకద్రవ్యాల సంబంధించి 2025 సంవత్సరంలో 55 కేసులు నమోదు కాగా 156 మంది అరెస్టు అయ్యారని, 41 కిలోల గంజాయిని స్వాధీన పరుచుకోవడం జరిగిందని, మాదకద్రవ్యాల తరలింపుపై ప్రత్యేక నిఘా ఏర్పాట్లు చేసి నిరోధించడం జరుగుతుందని తెలిపారు. ఎక్కడైనా మత్తు పదార్థాల నిల్వ ఉన్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100లో సమాచారం అందించి తగ్గుముఖం పట్టేలా సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ప్రధానంగా డ్రగ్స్ ఉత్పత్తి, రవాణాను అరికట్టడంలో టాస్క్ ఫోర్స్ బృందాల ద్వారా చెక్‌పోస్ట్ ల వద్ద విస్తృత తనిఖీలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. డ్రగ్ ఇన్స్పెక్టర్ జిల్లాలోని మందుల దుకాణాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించి సరైన అనుమతులు లేని దుకాణాలపై చర్యలు తీసుకోవడంతో పాటు వైద్యుల సూచన లేకుండా మందులు విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---



## శిశు గృహాలల్లో దుప్పట్ల

**ఆదిలాబాద్, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో చలి తీవ్రత అధికంగా ఉండటంతో స్థానిక శిశు గృహాల్లో ఆశ్రయం ఉంటున్న అనాథ శిశువులకు జగదాంబ ట్రేడర్స్ యజమాని యంరాజ్ చేయూతనందించారు. సోమవారం శిశువులందరికీ అవసరమైన స్వెటర్లు, దుప్పట్లను ప్యూర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పంపిణీ చేసి ఉదారత చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీవో రాజేంద్ర ప్రసాద్, శిశుగృహ మేనేజర్ విజయలక్ష్మి, సిబ్బంది స్వప్న, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బంగారం శుద్ధి చేస్తామని చెప్పి బంగారం అపహరణ

**ఆసిఫాబాద్, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పట్టపగలే దొంగలు రెచ్చిపోతున్నారు. ఓ ఇంట్లో బంగారం శుద్ధి చేస్తామని చెప్పి ఓ మహిళ మెడలోని గొలుసు, చెవి కమ్మలను దుండగులు దొంగిలించిన సంఘటన కాగజ్ నగర్ పట్టణంలోని పెట్రోల్ బంక్ ఏరియాలో చోటు చేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. కాగజ్‌నగర్ లోని పెట్రోల్ బంక్ ఏరియాలోని సంధ్య శ్రీవాత్సవ్ ఇంట్లో బంగారం వెండి ఆభరణాలు శుద్ధి చేయిస్తామంటూ ఇంటికి వచ్చిన ఇద్దరు దుండగులు రాగి చెప్పుతో వెండి వస్తువులను ముందుగా శుద్ధి చేశారు. తర్వాత మహిళ మెడలో ఉన్న గొలుసు, చెవి కమ్మలు ఇస్తే శుద్ధి చేస్తామని చెప్పారు. ముందుగా ఓ డబ్బాలో వేడి నీళ్లు పోసిన తర్వాత ఓ కెమికల్ కూడా వేసి అందులో తన గొలుసు, చెవి కమ్మలు వేశారు.. వాటిని 10 నిమిషాల తర్వాత తీసి చూడాలని చెప్పి వెళ్లిపోయారు. ఇక పది నిమిషాల తర్వాత డబ్బాలో చూస్తే రెండున్నర తులాల బంగారాన్ని దొంగిలించిన ట్లు గుర్తించిన బాధితులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

---

# ఏజెన్సీలో ఎస్సీలకు అన్యాయం



**లక్షెట్టిపేట, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏజెన్సీ ఏరియాల్లోని ఉప సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్స్‌లో ఎస్సీలకు అన్యాయం చేస్తున్నాయని ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు గోళ్ళ రాయమల్లు అన్నారు. సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... 2011 జనాభా లెక్కల ప్రకారం ఏజెన్సీ ఏరియాలో ఎస్సీలకు వార్డు సభ్యుల రిజర్వేషన్స్ కేటాయించడం అనేది 2018 వరకు జరిగిందన్నారు.. కానీ 2018 నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏజెన్సీలో ఎస్సీ వార్డ్ సభ్యుల ఎన్నికకు రిజర్వేషన్స్ అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీలను మినహాయించి మిగతా అన్ని వర్గాల వారికి 2018 నుంచి నేటి ఎన్నికల వరకు నూతన జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్స్ కల్పిస్తున్నాయని వివరించారు. ఏజెన్సీ ఏరియాల్లో ఎస్సీలు జన్మించడమే తప్పా? అని ప్రశ్నించారు. ఏజెన్సీ ఏరియాల్లో ఎస్సీ వార్డ్ రిజర్వేషన్స్ తొలగించడం వలన ఉప సర్పంచ్ పదవి తమ వర్గాలకు అందకుండా పోతుందన్నారు. అనంతరం అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు చిప్పకుర్తి నారాయణ మాట్లాడుతూ.. జనాభాలో రెండున్నర శాతం ఉన్నటువంటి అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్స్ ఇచ్చి బీసీ, ఇతర బలహీన వర్గాలకు తీరని అన్యాయం చేశారన్నారు. ఇప్పటికైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఉన్నటువంటి ఎస్సీ పాలకులు ఈ వచ్చే ఎన్నికల్లో ఎస్సీలకు న్యాయం జరిగేలా ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఐక్య వేదిక మండల ప్రెసిడెంట్ చొప్పదండి రమేష్, మండల నాయకులు తోటపల్లి మహేందర్, లింగంపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## నూతన విత్తన చట్టంపై చర్చలో భాగస్వాములవ్వాలి

**పెంబి, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**



కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువస్తున్న నూతన విత్తన చట్టం ముసాయిదాలోని లోటుపాట్లపై రైతులు, విత్తన డీలర్లు, అధికారులు, సహకార సంఘాల సభ్యులు, నాయకులతో మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో సామూహిక చర్చ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పెంబి మండల వ్యవసాయ అధికారి నవీన్ నాయక్, ఇటిక్యాల ఏఈఓ రాజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ.. గత 6 దశాబ్దాలుగా అమలులో ఉన్న విత్తన చట్టం స్థానంలో కేంద్ర ప్రభుత్వం నూతన విత్తన చట్టాన్ని తీసుకువస్తూ ఈ నెల 13 న ముసాయిదా విడుదల చేసి ప్రజల నుండి సలహాలు సూచనలను కోరిన నేపథ్యంలో మంగళవారం రోజున మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉదయం 9 గంటల నుండి నిర్వహించనున్న నూతన విత్తన చట్టం ముసాయిదా పై చర్చా కార్యక్రమానికి మండలంలోని రైతులు, రైతు సంఘాలు, సహకార సంఘాల ప్రతినిధులు, విత్తన డీలర్లు, అగ్రి ఎన్జీవోల ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొని మీ అమూల్యమైన సలహాలు సూచనలు అందజేయాల్సిందిగా ఈ సందర్భంగా ఏవో ప్రజలను కోరారు.

---



## మద్యం దుకాణాలను ఎత్తివేయాలని ఆందోళన

**ఆసిఫాబాద్, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**

వైన్స్ షాపులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం కాగజ్‌నగర్ మండలంలోని ఈస్గాంలోని పంచశీలనగర్ కాలనీకి చెందిన మహిళలు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. నివాస ప్రాంతంలో వైన్స్ షాపు ఏర్పాటు చేయడంతో షాపుకు వచ్చే మందుబాబులు ఇండ్ల ముందు అసభ్యంగా ప్రవర్తించడంతో పాటు మూత్ర విసర్జన చేస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పారు. స్కూల్‌కి వచ్చిపోయే పిల్లలు సైతం భయాందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్సైజ్ అధికారులు స్పందించి మహిళల భద్రత దృష్ట్యా వైన్స్ షాపులను ఎత్తివేసి వేరేచోట తరలించాలని డిమాండ్ చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం

**నిర్మల్, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షునిగా పార్టీ అధిష్టానం తనను ఎంపిక చేయడం సంతోషంగా ఉందని నిర్మల్ జిల్లాలో అందర్నీ కలుపుకొని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. సోమవారం నిర్మల్ వచ్చిన సందర్భంగా స్థానిక విశ్రాంతి భవనంలో మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమా రెడ్డి ధర్మాజీ రాజేందర్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ అర్జున్ అలీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంబరి రాజేశ్వర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ యాదవ్ పిపిసిసి అధ్యక్షులు రమణారెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు సన్మానం చేశారు. కొత్త డిసిసి అధ్యక్షుని నాయకులు అభినందనలు తెలిపారు.





# పేదల సొంతింటి కలను సాకారం చేయడం ప్రజాప్రభుత్వం ధ్యేయం

## ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన జిల్లా ఇంచార్జీ మంత్రి జూపల్లి కృష్ణా రావు

**ఆదిలాబాద్, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ అర్బన్ మండలం అనుకుంట గ్రామంలో లబ్ధిదారులు బాస గంగమ్మ, ఆమె భర్త రమేష్‌కు కేటాయించిన ఇందిరమ్మ ఇల్లును సోమవారం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. కార్యక్రమానికి విచ్చేసిన మంత్రికి గ్రామస్తులు సంప్రదాయ పద్ధతిలో దప్పులతో స్వాగతం పలికారు. అలాగే లబ్ధిదారులను మంత్రి పట్టు వస్త్రాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేద కుటుంబాలకు గృహం కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత అంశమని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి దశలవారీగా ఇండ్లు నిర్మించి అందిస్తామని భరోసా ఇచ్చారు. ఇందిరా గాంధీ కాలం నుంచే పేదల గృహ హక్కుల కోసం ప్రభుత్వాలు పనిచేస్తున్నాయి. ఈ ప్రయాణాన్ని మరింత వేగవంతం చేస్తామని మంత్రి అన్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. ఇంకా ఇండ్లు నిర్మించని అర్హులకు బ్యాంకులు, శ్రీనిధి, మహిళా సంఘాల ద్వారా సులభ రుణాలు అందించే విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని చెప్పారు. ఆదిలాబాద్‌లో ఏర్‌పోర్టు నిర్మాణ పనులను వేగవంతం చేస్తామని ప్రకటించారు. గ్రామంలో రోడ్లు, వైకుంఠధామం, ఇతర ప్రజా అవసరాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తామన్నారు. ఇటీవలి వరదలతో నష్టపోయిన కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి త్వరితగతిన సహాయం అందేలా చర్యలు చేపడతామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ జి. నగేశ్, ఎమ్మెల్యే పాయల్ శంకర్, డీసీసీబీ చైర్మన్ బోజరెడ్డి, అదనపు కలెక్టర్లు రాజేశ్వర్, శ్యామల దేవి, ఐటిడిఏ పీవో యువరాజ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## బెజ్జూర్ వైద్యాధికారిగా శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ

**బెజ్జూర్, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**

బెజ్జూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తాళ్లపల్లి శ్రీనివాస్ వైద్యాధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది వైద్యాధికారిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ... ఎంబిబిఎస్ చదివి వైద్యాధికారి ఉద్యోగం సాధించి సొంత మండలంలోని ప్రజలకు వైద్య సేవలు అందించడం ఆనందంగా ఉందని తెలిపారు. మారుమూల ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు చేసేందుకు అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి మాన్విత, వైద్య సిబ్బంది ఉన్నారు.

## విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన సేవలందించేందుకు కృషి

**నిర్మల్, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**

విద్యుత్ వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలను అందించేందుకు కృషి చేస్తానని ఎంపీడీసీఎల్ నిర్మల్ టౌన్ ఆపరేషన్ ఏడిఈ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం నిర్మల్ బాధ్యతలను స్వీకరించి మాట్లాడారు. పట్టణ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్య సేవలు ఆన్లైన్ పౌర సేవలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. కమర్షియల్ ఏఈగా తన సేవలను గుర్తించి తనకు ఏడిఈగా బాధ్యతలను అప్పగించిన ఉన్నత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను ఏడిఈ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ఉన్నారు.



# మండలాల అభివృద్ధికి కృషి చేస్తా

## ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి

**నార్నూర్, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**

ఉమ్మడి మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి అన్నారు. ఆదిలాబాద్ జిల్లా నార్నూర్, గాదిగూడ మండలాల్లో సోమవారం పర్యటించారు. నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ నమూనా గృహాలను ఆమె ప్రారంభించారు. అనంతరం మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని మారుమూల మండలలైన నార్నూర్, గాదిగూడ అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్థులను కోరారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యత పాటించడం లేదని ఆదివాసి నాయకుడు అర్కా గోవింద్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే నాణ్యత పాటించేలా చూడాలని హౌసింగ్ ఏఈ శ్రీకాంత్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జాడి రాజాలింగం,ఎంపీడీవో పుల్లారావ్, నార్నూర్ సహకార సంఘం చైర్మన్ ఆడే సురేష్, ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్



శ్రీరామ్ జాదవ్, ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సోయం మారుతి, మాజీ వైస్ చైర్మన్ తోడసం నాగోరావ్, మాజీ జడ్పీటీసీహేమలత బ్రిజ్జిలాల్, సహకార సంఘం డైరెక్టర్ దుర్గే కాంతారావ్, ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జాదవ్ కైలాస్, నాయకులు మెస్రం హన్మంత్ రావ్, లోకండే దేవరావ్, సయ్యద్ ఖాసిం, ఉద్ధవ్ కాంబ్లే ఉన్నారు.

# టీబీ ముక్త్ భారత్ అభియాన్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**తాండూర్, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**

టీబీ ముక్త్ భారత్ అభియాన్ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని, టీబీ వ్యాధి బారిన పడకుండా జాగ్రత్త పడాలని తాండూర్ పీహెచ్‌సీ వైద్యాధికారులు ఝాన్సీ, ప్రసన్న తెలిపారు. మండలంలోని అచ్చలాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో వైద్య సిబ్బంది టీబీ ముక్త్ భారత్ అభియాన్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీబీ వ్యాధి పూర్తిస్థాయి నివారణకు ప్రభుత్వం ప్రత్యేకంగా కార్యక్రమం నిర్వహించి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తుందన్నారు. ఆకలి మందగించడం, బరువు తగ్గడం, చెమటలు పట్టడం, గొంతు భాగంలో గడ్డలు ఏర్పడడం తదితర లక్షణాలుంటే టీబీ వ్యాధిగా గుర్తించాలన్నారు. ఎవరికైనా వ్యాధి నిర్ధారణ అయితే వారికి ఉచితంగా మందులతో పాటు పౌష్టికాహారం, ప్రతినెల రూ.1,000 బ్యాంకు ఖాతాలో జమ అవుతుందని పేర్కొన్నారు. వైద్య శిబిరంలో సూపర్‌వైజర్లు తారాబాయి,



రమాదేవి, ఎంఎల్‌హెచ్‌పీ, సీహెచ్‌వో ఓడ్నాల ప్రసన్న, పంచాయతీ సెక్రటరీ కల్పన, ఏఎన్ఎం కే ప్రవీణ, పారిజాత, పుష్పలత, ఎల్టీ హకీమ్, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులు

**నిర్మల్, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బిఎంఆర్ కరాటే-డో మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించబడిన 4వ రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్‌షిప్-2025లో నిర్మల్ అల్ఫోర్స్ ఈ-టెక్నో స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించడం పాఠశాలకు గర్వకారణమన్నారు. వెండి బంగారు పతకాలు సాధించిన వైభవ్ రెడ్డి విక్రాంత్ రెడ్డి విహార్‌శివ విగ్నేష్ అనే విద్యార్థులను పాఠశాల చైర్మన్ నరేందర్ రెడ్డి ఉపాధ్యాయులు అభినందించారు.



# లేబర్ కోడ్‌లు రద్దు చేసే వరకూ పోరాటం తప్పదు

**సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ నాయకులు**

**నేడు గనులపై నల్ల బ్యాడ్జీలతో నిరసన - రేపు జీఎం కార్యాలయాల ఎదుట ధర్నా**

**శ్రీరాంపూర్, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్‌లను రద్దు చేసే వరకూ పోరాటం తప్పదని సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. సోమవారం మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జేఏసీ నాయకులు ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కే వీరభద్రయ్య, టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, కార్యదర్శి పానగంటి సత్తయ్య, ఐఎన్‌టీయూసీ కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్‌రావు, ప్రధాన కార్యదర్శి ఏనుగు రవీందర్‌రెడ్డి, సీఐటీయూ అధ్యక్షుడు రాజారెడ్డి, ఉపాధ్యక్షుడు సదానందం మాట్లాడారు. లేబర్‌కోడ్‌లను వ్యతిరేకిస్తూ ఈ నెల 25న సింగరేణి వ్యాప్తంగా గనులు, ఓసీపీలపై నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనలు చేపడుతామని, 26న కలెక్టర్లకు వినతి పత్రాలు అందిస్తామని, అదే రోజు సాయంత్రం జీఎం కార్యాలయాల ఎదుట 3000 మంది కార్మికులతో మహా ధర్నా చేపడుతామన్నారు. సమ్మె చేయాలంటే 14 రోజుల ముందు నోటీసు ఇవ్వాలని, మెరుపు సమ్మెలకు అవకాశం లేదన్నారు. దేశంలో రాజకీయ పార్టీలకు లేని 51 శాతం ఓటింగ్, కార్మిక సంఘాలకు ఎందుకు విధిస్తున్నారని ప్రశ్నించారు. దేశంలో బీజేపీ 51 శాతం ఓట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందా అని ప్రశ్నించారు. కార్మిక, పారిశ్రామిక వ్యతిరేక చట్టాలు, నాలుగు కోడ్‌లను రద్దు చేసే వరకూ పోరాటం తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముస్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా, టీబీజీకేఎస్ కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పొగాకు రమేశ్, ఏరియా కార్యదర్శి గడ్డం మహిపాల్‌రెడ్డి, వెంగళకుమారస్వామి, తొంగల రమేశ్, ఐఎన్‌టీయూసీ కేంద్ర కార్యదర్శి గరిగె స్వామి, మైనింగ్ స్టాఫ్ ఇన్‌చార్జి తిరుపతిరాజు పాల్గొన్నారు.






## జిల్లా కలెక్టర్, జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ

**ఆసిఫాబాద్, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా నూతన ఎస్పీ నితిక పంత్ సోమవారం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జడ్జీ రమేష్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో శాంతి భద్రతలు, నేరాల నియంత్రణ, ప్రభుత్వ కార్యక్రమాల అమలు, ప్రజా సేవల సమన్వయం వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్, జడ్జిలకు పూలమొక్కలను అందజేసి అందజేశారు.

## ఎమ్మెల్యే ఆదేశాలతో డ్వాక్రా మహిళలకు చీరల పంపిణీ



**జన్నారం, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**

ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు, సోమవారం జన్నారం మండలం హాస్టల్ తండా గ్రామంలోని డ్వాక్రా మహిళలకు పంచాయతీ సెక్రెటరీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తుమ్రం సౌజన్య, కాంగ్రెస్ నాయకులు మాలావత్ రమేష్ నాయక్, బండారి పోశెట్టి, బాదావత్ శ్రీకాంత్, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వాలి

**ఆదిలాబాద్, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి సోమవారం టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిశారు. అదిలాబాద్ నియోజకవర్గంలో రాజకీయ అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా స్థానిక ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులకు అవకాశం కల్పించాలని ఆయనను కోరారు. ఈ మేరకు ఆయన సానుకూలంగా స్పందించి తప్పకుండా అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

## ఆలయంలో దొంగల బీభత్సం

**మందమర్రి, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని రామన్ కాలనీలో ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం రాత్రి దొంగలు చొరబడి, హుండీని పగలగొట్టి అందులోని నగదును అపహరించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని, ఎస్ఐ రాజశేఖర్ నేతృత్వంలో జాగిలాల సహాయంతో దొంగల ఆచూకీ కోసం గాలిస్తున్నారు.



## అందరి సహకారంతోనే మండలాభివృద్ధి : ఎంపీడీవో పుల్లారావ్



**నార్నూర్, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**

ప్రతి ఒక్కరి సహకారంతోనే మండలం అభివృద్ధి సాధ్యమని ఎంపీడీవో పుల్లారావ్ అన్నారు. సోమవారం నార్నూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఎంపీడీవో పుల్లారావ్, ఎంపీవో మహేష్ నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ అందరి సహకారం ఉంటేనే మండలాన్ని అభివృద్ధి సులభతరంగా ఉంటుందన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించాలి అర్హులకు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సోయం మారుతి, మాజీ జడ్పీటీసీ హేమలత బ్రిజ్జిలాల్, డైరెక్టర్లు దుర్గే కాంతారావ్, జాదవ్ కైలాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దేవ్‌రావు, చిన్నయ్య, అర్క గోవింద్, సత్తార్ తదితరులున్నారు.

## ఎంపీడీవో నిర్లక్ష్యం వల్లే రిజర్వేషన్లు రాలే

**బీసీ ఐక్యవేదిక నాయకుల మండిపాటు**

**భీమారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట బైఠాయింపు - ఎస్ఐ చొరవతో ఆందోళన విరమణ**




**భీమారం, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**

ఎంపీడీవో ప్రభుత్వానికి తప్పుడు రిపోర్టు ఇచ్చారని, ఆయన నిర్లక్ష్యం వల్లే బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని, 11 గ్రామ పంచాయతీల్లో ఒక్క సర్పంచ్ స్థానాన్ని కూడా బీసీలకు కేటాయించలేదని ఆ కుల సంఘాల ఐక్య వేదిక నాయకులు మండిపడ్డారు. ఈ మేరకు మంచిర్యాల జిల్లా భీమారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట బైఠాయించిన నిరసన తెలిపారు. బీసీలకు 42 రిజర్వేషన్లు వచ్చే వరకూ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కలగూర రాజకుమార్, బీజేపీ మండల అధ్యక్షుడు బోర్లకుంట వెంకటేశ్ నేత మద్దతు తెలిపారు. ఎంపీడీవోను విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఎంపీడీవో పొంతనలేని సమాధానాలిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భీమారంలో వార్డు స్థానాలు కూడా ఇష్టం వచ్చినట్లు కేటాయించారని, వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు. ఎస్ఐ శ్వేత అక్కడికి చేరుకొని ఎంపీడీవో మధుసూదన్‌తో పాటు ఆందోళనకారులతో మాట్లాడారు. కలెక్టర్ దగ్గరకు వెళ్తే న్యాయం జరుగుతుందని తెలిపారు. కలెక్టర్ సీసీతో ఎస్ఐ మాట్లాడించారు. ఆపై కలెక్టరేట్‌కు వెళ్లారు. కార్యక్రమంలో నాయకులు వేముల శ్రీకాంత్ గౌడ్, ఆవుల సురేశ్‌యాదవ్, లక్ష్మణ్ యాదవ్, కొమ్ము కుమార్ యాదవ్, పానుగంటి లచ్చన్న, సుంకరి భూమేశ్, ఉప్కమల్ల పున్నం చందు, ఉప్కమల్ల శ్రీనివాస్, ఉప్కమల్ల సదాశివ, తాళ్లవేణు, అరకట్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## పురుగుల మందు తాగి యువ రైతు ఆత్మహత్య

**తలమడుగు, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**

అధిక వర్షాలతో పంట దిగుబడి రాక, చేసిన అప్పులు ఎలా తీర్చాలని బెంగతో ఓ యువ రైతు ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై రాధికా తెలిపారు వివరాల ప్రకారం... మండలంలోని డోర్లీ గ్రామానికి చెందిన లింగన్న తన తండ్రి పేరు మీద గల మూడు ఎకరాల 30 గుంటల భూమిలో కుటుంబ సభ్యులతో పాటు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. వ్యవసాయానికి తీసుకొచ్చిన అప్పు దాదాపు మూడు లక్షల వరకు ఉంటుందన్నారు. వ్యవసాయ పొలంలో పత్తి పంట వేయగా భారీ వర్షాలకు పంట నష్టం జరిగిందనే మనస్తాపంతో ఈనెల 23 రాత్రి సమయంలో లింగన్న (23) పురుగుల మందు తాగా స్పృహ తప్పి పడిపొగ కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం రిమ్స్ ఆస్పత్రికి తీసుకెళ్లరు. చికిత్స పొందుతూ సోమవారం మరణించగా మృతుడి తల్లి జలారపు విమల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## గ్యారెంటీలను అమలు చేయాలి

**నిర్మల్, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని సిపిఐ ఎం ఎల్ న్యూ మాస్ పార్టీ జిల్లా నేతలు నంది రామయ్య రాజన్న డిమాండ్ చేశారు. ప్రభుత్వ హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ సోమవారం ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. పెన్షన్లను పెంచాలని 500 కి గ్యాస్ సిలిండర్ అందించాలని రైతుబంధును అందరికీ అమలు చేయాలని పెట్టుబడి సాయం వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలున్నారు.



## అంగన్వాడీ సమస్యల పరిష్కారానికి మహాసభలు

**ఆదిలాబాద్, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**

అంగన్వాడీ కార్యకర్తల సమస్యల పరిష్కారానికి చేపట్టాల్సిన ఉద్యమ కార్యాచరణ కోసమే మంగళ, బుధవారాలు మహాసభలు నిర్వహించనున్నట్లు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం సీఐటీయూ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యూనియన్ ఐదో మహాసభలను ఈ నెల 25, 26 తేదీల్లో ఆదిలాబాద్‌లో నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ మహాసభలకు జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

## గంజాయి మొక్కలు సాగు చేసిన వ్యక్తిపై కేసు

**జైనూర్, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**

జైనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి మొక్కలు సాగు చేసిన కేసులో నిందితుడు బోలె పాండురంగ్‌కు ఐదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.50,000 జరిమానా విధిస్తూ ఆసిఫాబాద్ సెషన్స్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎం.పీ. రమేష్ తీర్పు వెలువరించినట్లు సోమవారం జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్ తెలిపారు. ఎస్పీ వివరాల ప్రకారం.. 18-10-2023న జైనూర్ ఎస్ఐ సందీప్‌కు లభించిన విశ్వసనీయ సమాచారం మేరకు భూసి మెట్ట గ్రామంలోని పత్తి పంటలో నిషేధిత గంజాయి మొక్కలను సాగు చేస్తున్న బోలె పాండురంగ్, పత్తి పంటలో తనిఖీ నిర్వహించగా, మొత్తం 50 గంజాయి మొక్కలు బయట పడ్డాయి. దీనిపై కేసు నమోదు చేసిన ఎఎస్ఐ రాథోడ్ ఉమేష్, తర్వాత దర్యాప్తు చేపట్టిన రెండో ఐఓ జీ. మల్లేష్ ( జైనూర్ సీఐ), మూడవ ఐఓ అంజయ్య (జైనూర్ సీఐ) విచారణ కొనసాగించా రు. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ జగన్మోహన్ రావు, తమ వాదనలు వినిపించగా, కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్ రామ్ సింగ్ సాక్షాధారాల సహకారం ద్వారా నిందితుడికి శిక్ష పడేలా కీలక పాత్ర పోషించారు. నిందితుడికి శిక్ష ఖరారయ్యేలా కృషి చేసిన ప్రస్తుత ఎస్సై జి. రవి కుమార్, ప్రస్తుత సీఐ రమేష్, ఎఎస్పీ చిత్తరంజన్ అలాగే కోర్ట్ లైజనింగ్ అధికారులను జిల్లా ఎస్పీ నితిక పంత్ అభినందించారు.

## రిజర్వేషన్లలో బీసీలకు అన్యాయం

**బెల్లంపల్లి, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**

పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని ప్రభుత్వం ప్రకటించిన రిజర్వేషన్లలో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని బీసీ నాయకులు వాపోయారు. సోమవారం రిజర్వేషన్ల వ్యతిరేకిస్తూ బెల్లంపల్లి తహసీల్దార్ కృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బెల్లంపల్లి మండలంలో ఉన్న 17 గ్రామ పంచాయతీలకు గాను, బీసీ రిజర్వేషన్లు సంబంధించి బీసీలకు 42% అంటే 7 సర్పంచి రిజర్వేషన్లు రావాల్సి ఉండగా కనీసం పాత పద్ధతిలో 23% ఇచ్చిన కూడా 4 స్థానాలు రిజర్వేషన్ ఇవ్వాలనీ తెలిపారు. ఇచ్చిన రిజర్వేషన్లలో బెల్లంపల్లి మండలంలో ఉన్న 17 గ్రామ పంచాయతీలకు రెండు రిజర్వేషన్లు ఇచ్చి బీసీలకు అన్యాయం చేశారని విమర్శించారు. కార్యక్రమంలో బెల్లంపల్లి బీసీ నాయకులు గంధం తిరుపతి, పనస గణేష్ బత్తుల రమేష్ మార్తా బాపు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



**ఆసిఫాబాద్, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవో లోకేశ్వర్‌రావు, డిప్యూటీ కలెక్టర్ జాస్తిన్‌జోల్‌తో కలిసి దరఖా స్తులను స్వీకరించారు. జైనూరు మండలం నందునాయక్ తండాకు చెందిన సుజాత తన భర్త మరణించినందు ఆయన పేరిట ఉన్న భూమిని తన పేరిట విరాసత్ చేయాలని అర్జీ సమర్పంచారు. జిల్లా కేంద్రానికి చెందిన సత్యవతి తనకు రేషన కార్డు మంజూరు చేయాలని, దహెగాం మండలం లగ్గాం గ్రామానికి చెందిన భాస్కర్‌గౌడ్ తాను గీత కార్మికుడినని లైసెన్స్ మంజూరు చేయాలని, తిర్యాణి మండలం చెలిమెల కోలాంగూడకు చెందిన గంగారాం తన పట్టా భూమిని ఇతరులు కబ్జా చేసినందున విచారణ చేసి న్యాయం చేయాలని అర్జీ సమర్పించారు. కాగజ్‌నగర్ పట్టణంలోని రిక్షా కాలనీకి చెందిన ఫర్వీన్ సుల్తానా తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, సిర్పూర్(టి)కి చెందిన అమీనోద్దీన్ తాను బోర్ మెకానిక్ పని చేస్తున్నానని తనకు రావాల్సిన నాలుగు నెలల వేతనం ఇప్పించాలని దరఖాస్తు చేసుకున్నారు. రెబ్బెన మండలం జక్కలపల్లి గ్రామస్థులు తమకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ఆర్జీ పెట్టుకున్నారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అదికారులు పాల్గొన్నారు. దిన పత్రికల్లో వచ్చే ప్రతికూల వార్త కథనాలపై సత్వర చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవో లోకేశ్వర్‌రావులతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ జాస్తిన్ జోల్, జిల్లా సంబందాల అధికారి సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి...**

విద్యార్థులు చదువుతో పాటు క్రీడారంగంలో రాణించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. ఉమ్మడి జిల్లా స్థాయి షూటింగ్ బాల్ క్రీడా పోటీల్లో ఆసిఫాబాద్ జిల్లాకు బంగారు పతకం సాధించిన సందర్భంగా క్రీడాకారులను జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో అభినందించారు. అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవో లోకేశ్వర్‌రావు, యువజన క్రీడాధికారి అశ్వక్ అహ్మద్, గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి ఉన్నారు.



# వైద్యుడు మనోజ్ భరత్‌కు సన్మానం

**నిర్మల్, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ పట్టణంలోని ప్రదీప్ న్యూరో వైద్యులు మనోజ్ భరత్ కు సోమవారం వైద్యులు మెడికల్ అసోసియేషన్ సభ్యులు సన్మానం చేశారు. ఇటీవలే ఆయనకు అవార్డు రావడంతో వైద్యుడిని సన్మానం చేసి అభినందనలు తెలిపారు. శాలువతో సన్మానం చేసి పూలగుచ్చం అందించారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ల ప్రమోద్ నేరెళ్ల ప్రదీప్ కృష్ణమోహన్ గౌడ్ బద్రి శ్రీనివాస్ సాదం అరవింద్ తదితరులు ఉన్నారు.





## పత్తి రైతుల సమస్యలు రాష్ట్ర గవర్నర్ దృష్టికి

**ఆదిలాబాద్, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**


రాష్ట్రంలో పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దృష్టికి రైతు కమిషన్ బృందం తీసుకెళ్లింది. సోమవారం రాజ్ భవన్‌లో ఆయనతో రైతు కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు కేవీఎన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రాములు నాయక్, భవాని రెడ్డి, భూమి సునీల్ సమావేశమయ్యారు. సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను ఆలస్యంగా తెరవడంతో పాటు పత్తి అమ్ముకోవాలన్నా కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన కపాస్ కిసాన్ యాప్‌లో నమోదు చేసుకోవాలని నిబంధన పెట్టడంతో అమాయక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దానికి తోడు ఎకరాకు 7 క్వింటాళ్ల పత్తి మాత్రమే అనే నిబంధనను రైతుకు తలనొప్పిగా మారిందని కమిషన్ వివరించింది. ఈసారి రాష్ట్రంలో 48 లక్షల ఎకరాల్లో పత్తి సాగు జరిగిందని, అధిక వర్షాలు, తుఫాను వల్ల పత్తి రైతులు తీవ్ర నష్టపోయారు. తుఫాన్‌ను ఎదుర్కొని సాగుచేసిన పత్తి రైతుకు సీసీఐ నిబంధనలు ఆందో ళనకు గురి చేసిందని కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి తెలిపారు.

## లేబర్ కోడ్‌పై ఏఐటీయూసీ ఆందోళన

**బెల్లంపల్లి, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో లేబర్ కోడ్ పై ఏఐటీయూసీ నిరసన తెలిపింది. సోమవారం శాంతిఖనిలో నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఏఐటీయూసీ శాంతిఖనిలో సోమవారం ఆందోళన చేశారు. 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు చట్టాలుగా మార్చడంపై ఆందోళనకారులు నిరసన తెలిపారు. వెంటనే లేబర్ కోడ్ చట్టాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ శక్తులకు మోడీ ప్రభుత్వం దాసోహం చేస్తుందని తీవ్రంగా విమర్శించారు. లేబర్ కోడ్ రద్దు కోసం సమస్యల పోరాటాలకు వెనుకడమన్నారు. అనంతరం ఈ గని మేనేజర్ విజయ్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచి కార్యదర్శి మల్లేష్, పిట్ కార్యదర్శి తిరుపతి, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ రమేష్, నాయకులు రత్నం ఐలయ్య ,వర్క్మెన్ ఇన్స్పెక్టర్లు మిట్టపల్లి రమేష్, మైన్స్ కమిటీ సభ్యులు రత్నం ప్రవీణ్, మహంకాళి సంతోష్, రామక్రిష్ణ, శ్రీకాంత్ కార్మికులు పాల్గొన్నారు.





## ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపుతున్న పత్తి రైతులు

**నిర్మల్, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**

ఖరీఫ్ సీజన్ పత్తి రైతులకు కన్నీళ్లు తెప్పిస్తున్నది. ప్రారంభంలో దుక్కి దున్ని విత్తనం పెట్టిన రైతుకు సకాలంలో వర్షాలు కురియక మొలకెత్తక నానా అవస్థలు పడ్డారు. పంట చేతికందే సమయంలో మొంథా తుఫాన్ ప్రభావంతో పక్షం రోజులపాటు కురిసిన అధిక వర్షాల కారణంగా పత్తి కాయలు నేల రాలగా.. మరి కొందరి రైతుల పత్తి నల్లబారింది. దీంతో దిగుబడి పడిపోయింది. పెట్టిన పెట్టుబడి రాక రైతులు పత్తి చేలను దున్నేస్తుండగా, మరికొందరు రైతులు గొర్రెలు, మేకలకు మేతకు వదిలివేసి ప్రత్యామ్నాయ పంటలైన జొన్న, పెసర, మొక్కజొన్న, నువ్వుల పంటల వైపు చూస్తున్నారు. ఎకరం పత్తి చేనులో 10 నుంచి 12 క్వింటాళ్ల దిగుబడి రావల్సి ఉండగా.. 4 నుంచి 5 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చిందని రైతులు ఆవేదన చెందుతున్నారు. మొదట కురిసిన వర్షాలకు పత్తి విత్తనాలు విత్తా. తర్వాత వర్షాలు సక్రమంగా కురియ కపోవడంతో మొలకెత్తలేదు. మళ్లీ విత్తనాలు విత్తగా మొలకెత్తాయి. పంట చేతి కందే సమయంలో పక్షం రోజులు కురిసిన వర్షాలకు పత్తి నేల రాలింది.







# ఉపాధ్యాయులే విద్యార్థి జీవిత మార్గదర్శకులు

## ప్రాజెక్ట్ అధికారి యువరాజు మర్మాట్

**ఉట్నూర్, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**

ఉపాధ్యాయులే విద్యార్థి జీవిత మార్గదర్శకులని ప్రతి విద్యార్థి యొక్క భవిష్యత్తును తీర్చిదిద్దే మహా క్రతువును ఉపాధ్యాయులే నిర్వహిస్తారని అందుకుగాను ఉపాధ్యాయులు నిరంతరం తమను తాము లక్ష్యాలు ఏర్పాటు చేసి తమ నైపుణ్యాలను మెరుగుపరుస్తూ నాణ్యమైన విద్యను అందించాలన్నారు సోమవారం పి.ఎం.ఆర్.సి కాంప్లెక్స్‌లో ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించుటకు విద్యార్థులకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్లాలని అన్నారు, ఆదిలాబాద్ నిర్మల్ జగిత్యాల జిల్లాల ప్రధానోపాధ్యాయులు జీవశాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ఉపాధ్యాయ శిక్షణ తరగతులు లోగో, ఉపాధ్యాయ కరదీపికలను డిప్యూటీ డైరెక్టర్ అంబాజీ కలిసి ఆవిష్కరించారు, అన్ని కేటగిరీలో ఉపాధ్యాయుల విడతల వారీగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఏసీఎంఓజగన్,టి దేవరావు,ప్రధానోపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్‌లు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**ఉట్నూర్, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఉట్నూరు సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ పరిపాలన అధికారి దామోదర స్వామి అన్నారు. సోమవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.మంచిర్యాల మండలం కన్నపాల్ గ్రామానికి చెందిన శంకర్ తనకు బొలెరో వాహనం మంజూరు కోరుతూ అర్జీ సమర్పించారు.ఉట్నూర్ మండలం సాకేరా గ్రామానికి చెందిన పద్మావతి తనకు ఏదైనా ఆశ్రమ పాఠశాలలో వర్కర్ ఉద్యోగం ఇపించమని కోరుతూ అర్జీ సమర్పించారు.తలమడుగు మండలం మడిపల్లి గ్రామానికి చెందిన రాజు తనకు కిరాణా లోన్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు పింఛన్, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా పరిపాలన అధికారి మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## డీసీసీ అధ్యక్ష బాధ్యతలు

# స్వీకరించిన ఆత్రం సుగుణ

**ఆసిఫాబాద్, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**


జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షురాలిగా నియమితులైన ఆత్రం సుగుణ సోమవా రం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డీసీసీ మాజీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. తరువాత ఇద్దరు జిల్లా పార్టీ అభివృద్ధి, కార్యకర్తల సమీకరణ, రాబోయే కార్యక్రమాల ప్రణాళికపై చర్చించారు. ఈ సందర్భంగా సుగుణ మాట్లాడుతూ తనపై ఉంచిన విశ్వాసానికి పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకు లు అనీల్‌గౌడ్, చరణ్, శ్యాం, ప్రశాంత్, దీపక్, రవీందర్, మహేష్‌గౌడ్, తిరుపతి, శ్రీనివాస్, తిరుపతి, బబ్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన విద్యార్థులకు రైతు

# సమస్యలపై అవగాహన ఉండాలి

**ఉట్నూర్, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**

ఉద్యాన కోర్సులు చదువుతున్న యువతీ, యువకులకు వివిధ ఉద్యాన పంటల సాగులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన కలిగి ఉండాలని ఐటిడిఏ ఉట్నూర్ హార్టికల్చర్ ఆఫీసర్ గుడిమళ్ల సందీప్ కుమార్ అన్నారు. సోమవారం నాడు ఆదిలాబాద్ పట్టణం దస్నాపూర్‌లోని హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలలో చదువు పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఏర్పాటుచేసిన వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. వృత్తి పరమైన నైపుణ్యం కలిగి ఉండాలని, విషయ పరిజ్ఞానం పెంచుకోవాలని, భవిష్యత్తులో రైతులకు ఉపయోగ పడే శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. గత సంవత్సరం ఉద్యాన పాలిటెక్నిక్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులకు ఉట్నూర్‌లోని ఐటిడిఏ ఉద్యాన నర్సరీలో వివిధ రకాల పంటల సాగు విధానాలపై అవగాహన కల్పించామని తెలిపారు. గత సంవత్సరం ఐటీడీఏ ఉట్నూర్ ఉద్యాన నర్సరీలో ఇంటర్న్ షిప్ చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మురళి, కళాశాల సిబ్బంది సి.అశ్విని, ఎం.చాణక్య, డి.అశ్విని, పాలిటెక్నిక్ విద్యార్థులు పాల్గొన్నారు.



# మహిళల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

## ఖానాపూర్ నియోజకవర్గ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్



**ఉట్నూర్, నవంబర్ 24 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రంలో మహిళల ప్రగతి, అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. సోమవారం ఉట్నూర్‌లోని ఐకేపీ కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రగతి కోసమే మహిళలను ఉన్నత స్థాయిలో ఉంచడమే లక్ష్యంగా ప్రజాప్రభుత్వం ముందుకు వెళుతుందని ఇందులో భాగంగానే మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతుందన్నారు. మహిళల పట్ల అపారమైన గౌరవంతోనే, మీకోసమే అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. మీకు ఏ సమస్యలు ఉన్నా నన్ను సంప్రదిస్తే సమస్యను పరిష్కరిస్తానని, ఇందిరమ్మ ఇళ్లు రాని ప్రతి ఒక్కరికి వచ్చే విడతలో ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మహిళా సంఘ సభ్యులు, మహిళలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.